17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 06 ఫిబ్రవరి 2024 | పేజీలు 15

అన్ని ఆర్థిక నేరాలకు కేంద్ర బిందువుగా కూడేరు మండలం జిల్లాలోనే అత్యంత పేరు ప్రఖ్యాతులు గాంచింది. రాజకీయ చదరంగంలో మాత్రం ఓటర్లను ప్రజలను మభ్యపెట్టేందుకు ఆరి తేరిపోయిన రాజకీయ నాయకులు మాత్రం ఈ ప్రాంతంలో మీకెంత.. మాకెంత మీరు కొంచెం.. మేము కొంచెం అనే తీరుతో యథేచ్ఛగా పంచుకొని తింటున్నారు.

అనంతపురం, మేజర్ న్యూస్

# వాటాలేసుకుని.. దోచేద్దాం!!



**ఈ అంశానికి సంబంధించి వివరాలు గమనిస్తే...**

ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలం ఇప్పేరు గ్రామంలో మట్టిని దోచేసుకొని కోట్ల రూపాయలను పోగేసుకుంటున్న వైనం అధికార యంత్రాంగానికి కళ్ళకు గంతలు కట్టి వదిలేస్తున్న వైనం యదేచ్ఛగా కనిపిస్తోంది. ఇప్పేరు గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని వేల రూపాయలకు అమ్ముకుంటున్నారు. కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామంలో రోజుకు వందల సంఖ్యలో టిప్పర్లతో మట్టిని అమ్మేస్తున్న అడిగే నాథుడే కరువయ్యాడు.

02 పేజీలో



## పట్ట పగలే మట్టి తరలింపు

- కూడేరు ఇప్పేరులో.. యథేచ్ఛగా భూదందాలు
- రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కనుమరుగు






ఆరోగ్యవంతమైన పిల్లల కోసం

## నులి పురుగులను నిర్మూలించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ఫిబ్రవరి 9వ తేదీన నిర్వహించాలని, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం రోజులలో డీవార్మింగ్ చేయబడని పిల్లలకు ఫిబ్రవరి 16వ తేదీలో జరిగే మాప్ – అప్ రోజులో అల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్రను వేయాలన్నారు. నులి పురుగులు ఉన్నట్లయి తే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారన్నారు. జిల్లాలోని 1,194 ప్రాథమిక పాఠశాలలు, 194 ప్రభుత్వ యూపీ స్కూల్స్, 358 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 26 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, 2,302 అంగన్వాడి కేంద్రాల్లో, ప్రైవేట్ ప్రాథమిక, యుపి, ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ నర్సింగ్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లోని 5,64,324 మంది విద్యార్థు లకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఉచితంగా అందించే అల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్ర ద్వారా నులిపురు గుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.నారాయణస్వామి, డిప్యూటీ కలెక్టర్లు నీలమయ్య, రవీంద్ర, ఆనంద్, ఆర్బిఎస్కె మేనేజర్ డి.రజిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఏపీ ఈసెట్ -2024 కన్వీనర్‌గా

## పిఆర్ భానుమూర్తి బాధ్యతల స్వీకరణ

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

ఏపీ ఈసెట్ కన్వీనర్‌గా జేఎన్టీయూఏ ఆచార్య పి.ఆర్. భానుమూర్తి సోమవారం భాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆచార్య పి.ఆర్.భానుమూర్తి మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి, జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాసరావు, రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ తమపై నమ్మకం ఉంచి ఏపీ ఈసెట్ కన్వీనర్‌గా నియమించి నందుకు కృతజ్ఞతలు

మిగతా 2లో

పుట్టపర్తిపై పత్తి కుటుంబం

## చెరగని ముద్ర!!

- ప్రజా రాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి మెగా కుటుంబంతోనే...
- 2019 ఎన్నికల్లో పుట్టపర్తి జనసేన అభ్యర్థిగా పత్తి చలపతి పోటీ..
- పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్‌గా కొనసాగుతున్న పత్తి చంద్రశేఖర్
- జనసేన బలోపేతానికి ఆరు మండలాల్లో కేడర్ నిర్మాణం కార్యాలయాలు ఏర్పాటు...
- అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా ముందుకెళ్తున్న పత్తి చంద్రశేఖర్...
- అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు...
- కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ.. ఆర్థిక చేయూతనందిస్తూ...
- పుట్టపర్తి నియోజకవర్గం టికెట్ జనసేనకి వస్తే పత్తి చంద్రశేఖరే అభ్యర్థి...



04 పేజీలో

02



కులగణన సర్వే, లక్ష్య సాధన

## పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను పరిశీలించి నిర్ణీత కాలంలో వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ఈ అంశంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ రాదని వీలైనంత త్వరగా అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమం జిల్లాలో జరిగిన నేపథ్యంలో వాలంటీర్లదే కీలక పాత్ర ఉంటుందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు కులగణన

జిల్లా పోలీసు

## స్పందనకు 134 పిటీషన్లు

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి



,గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 134 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.లోకేశ్వరి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నూతన తాసిల్దార్ ఎం.లోకేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ ఉషారాణి చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజా సమస్యల తక్షణమే పరిష్కరించాలని ఆమె సిబ్బందిని కోరారు.

## అక్రమ పదోన్నతిని రద్దు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కలగళ్ల గ్రామంలోని అంగ న్వాడీ వర్కర్ పదోన్నతిలో సిడిపిఓ ధనలక్ష్మి నిబంధనలకు విరుద్ధంగా చేయడంతో అర్హులైన వర్కర్ కు అన్యాయం జరిగిందని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కలగళ్ల గ్రామంలో రెండు అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని, అందులో ఒక వర్కర్ పోస్టు ఖాళీ కావడంతో, అదే అంగన్వాడి సెంటర్లలో ఆయాగా పనిచేస్తున్న ఇద్దరు పోటీ పడగా, నిబంధనల ప్రకారం చదువు కొని పదవ తరగతి పాస్ అయిన ఆయా కి వర్కర్ గా పదోన్నతి కల్పించకుండా, చదువు లేని ఆయాకు వర్కర్ గా సిడిపిఓ పదోన్నతి కల్పించారని, అక్రమ పదోన్నతిని రద్దు చేయాలని అనేకమార్లు ఐసిడిఎస్ జిల్లా అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోలేదని కలెక్టర్ కు వివరించారు. వెంటనే అక్రమ పదోన్నతిని పదవ తరగతి పాసైన ఆయాకి వర్కర్‌గా పదోన్నతి కల్పించాలని కోరారు.

## నూతన తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ



**శింగనమల మేజర్ న్యూస్ :** సింగనమల నూతన తహశీల్దార్ గాకే. శోభన్ బాబు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా రైల్వే కొండాపురం లో విధులు నిర్వహిస్తూ బదిలీ పై సింగనమల మండలంకు వచ్చారు. ఇక్కడ తాసిల్దార్ విధులు నిర్వహిస్తున్న ఈశ్వరమ్మ ను అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన సింగనమల తహశీల్దార్ కె శోభన్ బాబుకు రెవిన్యూ సిబ్బంది డిటి ప్రకాష్ రావు, మండల సర్వేర్ గోవిందరాజులు, సీనియర్ అసిస్టెంట్ సిబ్బంది, పూలమాలలు, పుష్పగుచ్చాలు శాలువాలతో స్వాగతం పలికారు.

## పెద్ద ముష్టూరులో కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి మనం చేసుకున్న పాపం వలన కానీ, ఎలాంటి శాపం ఫలితంగా నో రాదని, వ్యాధి మైకో బ్యాక్టిరిం లెప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎండి షఫీ అన్నారు. సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు కేంద్రం పరిధిలోని పెద్ద ముష్టూర్ లో వైద్య ఆరోగ్య సిబ్బంది కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ 2024 జనవరి 30 నుంచి 2024 ఫిబ్రవరి 13 వరకు వైద్య ఆరోగ్యశాఖ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చర్మంపై, నరాలపై కుష్టు వ్యాధి ప్రభావాన్ని చూపుతోందని సూచించారు. శరీరంపై స్పర్శ లేని రాగి మచ్చలు ఉంటాయని, ముఖము, చెవులు, వీపు మీద నొప్పి లేని బుడగలు, కనురెప్పలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవడం, ముక్కు దూలం అనిగి పోయి ఉండటం లాంటి లక్షణాలు కనిపిస్తే కుష్టు వ్యాధి గ భావించాలని అవగాహన కల్పించారు. ఈ వ్యాధి బహుళ ఔషధ చికిత్స ద్వారా నయం చేసుకోవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రఘునాథ్, సి ఓ భగవాన్ దాస్, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ ఈసెట్ -2024 కన్వీనర్‌గా పిఆర్ భానుమూర్తి బాధ్యతల స్వీకరణ

**మొదటి పేజీ తరువాయి :** తెలిపారు. ఇచ్చిన ఈ భాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య సి.శోభా బిందు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, పి ఆర్ ఓ డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి గారు, డాక్టర్ దిలీప్ కుమార్, డా. మధు సూధన రెడ్డి, భోధన, భోధనేతర ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం...

### ఆరోగ్యాన్ని కాపాడుకుందాం : ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పిలుపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడుకుందామని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జంబు గుపల గ్రామ ప్రజలకు పిలుపు నిచ్చారు. డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నగేష్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జంబగుంపుల గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఐదవరోజు సోమవారం గ్రామాల్లోని వీధులను తిరిగి శుభ్రం చేసిన విద్యార్థులు పలు చోట్ల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనందరికీ మంచి ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఇంటివద్ద రెండు మొక్కలు నాటుకోవాలని ప్రజలకు తెలియజేశారు. అనంతరం ప్రధాన వీధులతో పాటు వివిధ గల్లీలో మురికి నీరుచేరుకున్న చోట బ్లీచింగ్ పౌడర్లను చల్లారు. నీరు నిల్వ చేయడం వల్ల కలిగే అనార్థాలపై గ్రామ ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నరేష్, మల్లికార్జున, నగేష్, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### గుంతకల్లు డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఎవరైనా అసాంఘిక కార్య పాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుంతకల్లు డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక బెలుగుప్ప పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న తగాధలకు వెళ్లకుండా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్ఐ శివకు సూచించారు ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాల కోసం ఏర్పాటు చేసిన గదులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఫర్నిచర్స్ సౌకర్యాలను అలాగే తాగునీటి సౌకర్యం తప్పనిస రిగా కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, బెలుగుప్ప ఎస్సై శివ ఏఎస్ఐలు రామదాసు, దేవదాసు, హెడ్ కానిస్టేబుల్ బాల నరసిం హులు, శ్రీనివాసులు, మల్లికార్జున పోలీసులు గోపి, రవి, మంజు నాథ, నాగభూషణ, జయసుధసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన హెచ్ హరినాథ రావు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల నూతన తహసిల్దార్‌గా హెచ్. హరినాథ రావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ డి ఓబులేసు బదిలీపై వెళ్లడంతో కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ తహసిల్దార్ గా పనిచేస్తున్న నేను బెలుగుప్ప తహసిల్దార్ గా బదిలీ పై వచ్చానన్నారు. అందరి సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం తహసిల్దారు హరినాథరావును రెవిన్యూ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరా, సీనియర్ అసిస్టెంట్ శర్మ వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# వాటాలేసుకుని... దోచేద్దాం!!

**మొదటి పేజీ తరువాయి**

### కన్నెత్తి చూడని నిఘా సంస్థలు

యథేచ్ఛగా ఆ ప్రాంతాల్లో మట్టి తరలిస్తున్న ఇరిగేషన్, మైనింగ్, విజిలెన్స్ అధికారులు మాత్రం అటుపక్క కన్నెత్తి కూడా చూడకపోవడం దారుణమని అంటున్నారు. కేవలం సామాన్య ప్రజలపై తమ ప్రతాపం చూపించే ఆయా శాఖల అధికారులు ఏకంగా ఊరు నుంచి వేల ట్రక్కులను మట్టిని తోలుకుంటున్న కనీసం ప్రశ్నించలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉంది. ఎవరికి అందించాల్సిన మామూలు వారికి చేరితే వారు కనీసం నోరెత్తరనే వాస్తవాన్ని గ్రహించిన అక్కడి ప్రాంత రాజకీయ నాయకులు నెల నెల మామూలుగా వారి వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రశ్నించాల్సిన అధికారులు నిర్లక్ష్య నిద్రలో మునిగిపోవడంతో వారి వ్యవహారం అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోంది.

### గతంలోనూ ఆలయం పేరుతో దొంగ సాకులు

గతంలో ఆలయం నిర్మిస్తామని దానికోసం మట్టిని అమ్ముతున్నామని చెప్పుకున్న వారు ఏళ్ల తరబడి మట్టిని తరలించి ఏ ఆలయం నిర్మించారు చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. అన్ని అనుమతులు అందించిన తర్వాత రూ. 1650 ప్రభుత్వానికి చెల్లించి మట్టిని తరలించాల్సిన అవసరం ఉంది. అయితే దీనికి సంబంధించి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఒక టిప్పర్ను రూ, 9500కు అమ్మేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు యథేచ్ఛగా తోలు కుంటున్నారు. ఇందులో పలువురు స్థానికంగా ఉన్న అధికారు లకు, స్థానిక పాలకులకు వాటాలు ఉన్నాయని తెలిసింది. ఏదేమైనా ఉన్నత అధికారులు దృష్టి పెట్టి ఈ అక్రమార్కుల ఆట కట్టించాలని పలువురు స్థానికులు కోరుకుంటున్నారు.

## కనేకల్లు తహశీల్దార్‌గా ఇందిరా రాణి బాధ్యతలు స్వీకరణ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు తహశీల్దార్ గా ఇందిరా రాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ రాజంపేట తహశీల్దార్ గా పనిచేసి సాధారణ ఎన్నికల్లో భాగంగా కనేకల్లుకు విచ్చేసినట్లు తెలిపారు. రైతులకు, ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## కులగణన సర్వే, లక్ష్య సాధన పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

ప్రక్రియపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో జరుగుతున్న సర్వే తో పాటు ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యసాధన పై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటా తిరిగి జిల్లావ్యాప్తంగా 90% కులగణన సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామ, వార్డు పరిధిలోని సచివాలయాల్లో ఏవైనా కారణాలవల్ల మిగిలిపోయిన కుటుంబాలు సర్వే కు సంబంధించిన వివరాలు నమోదు చేసుకొనే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన సర్వే నివేదికలను డివిజన్ స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులు , మున్సిపల్ కమిషనర్లు ,ప్రత్యేక అధికారులు పరిశీలించాల్సి ఉంటుందన్నారు. సోమవారం సాయత్రం లోగా 95% సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఈరోజు 17 మంది ఎంపీడీవోలు, వివిధ జిల్లాల నుంచి ఆయా మండలాల తాసిల్దారులు ఈ రోజు నుంచి విధులలో పాల్గొన్నారన్నారు. ఆఫీసర్లు, సెక్టర్ ఆఫీసర్లు, పోలింగ్ స్టేషన్లలో అన్ని మౌలిక వసతులు ఉన్నాయో లేదో క్షేత్రస్థాయిలో గుర్తించి నివేదికలను ఈనెల తొమ్మిదో తేదీలోపు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈనెల తొమ్మిదో తేదీన ఎన్నికల సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ శిక్షణకు నియోజకవర్గాలకు సంబంధించిన నియోజకవర్గ ఎన్నికల అధికారులు, నియోజకవర్గ సహా ఎన్నికల అధికారులు హాజరుకావాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఆర్ఓ బుక్ ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకుని ఉండాలని తెలిపారు, నామినేషన్ ప్రక్రియ గురించి జాయింట్ కలెక్టర్ శిక్షణ కార్యక్రమంలో వివరిస్తాడని పేర్కొన్నారు. మోడల్ ఆఫ్ కండక్ట్ అనే అంశంపై డిఆర్ఓ వివరిస్తాడని తెలిపారు. పెనుగొండ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు సంబంధిత అంశాలపై సమగ్రంగా శిక్షణ కార్యక్రమాలలో వివరిస్తారని తెలిపారు.ముఖ్యంగా ఓటర్ల తుది జాబితా తర్వాత మరికొంత అవకాశం ఇచ్చినప్పటికీ లోపాలు సరిదిద్దకపోవడం సరికాదన్నారు. పెండింగ్ లో ఉన్న 6 ,7 ,8 క్లైమ్ లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బిఎల్వోలు, విఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

## రైతులు బోర్లు వేసుకునేటప్పుడు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు



**శెట్టూరు మేజర్ న్యూస్ :** రైతులు బోర్లు వేసేకునేటప్పుడు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మహాదేవ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువు కాటకాలకు నిలయంగా ఉన్నది. ఈ సంవత్సరం కూడా అతి తక్కువ వర్షపాతం నమోదయిందిజ ఈ క్రమంలో రైతుల అప్పులు చేసి బోర్లు వేసుకుంటున్నారు. గతంలో ఒకడగు రూ.95లు ఇప్పుడు రూ.105లు తీసుకుంటున్నారు. ఇది కూడా కేవలం కల్యాణదుర్గం ప్రాంతంలో కొంతమంది బోరు ఓనర్లు డీజిల్ ధరలు పెరగకపోయినా రైతుల దగ్గర నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదనంగా డబ్బులు ఇవ్వని ఎడల బోరు వేయకుండా పూర్తిగా పనులు ఆపేస్తున్నారు. కావున దీని మీద తగు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శెట్టూరు జయరాములు, సిఎం వన్నురప్ప, బొమ్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గురుప్రసాద్‌రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



డి.హిరేహాల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రము నందు సోమవారం మండలానికి నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా భాద్యతలు చేపట్టిన గురు ప్రసాద్ రెడ్డిని మండల వైసిపి కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలివడం జిరగింది. ఈ సందర్భంగా గురు ప్రసాద్ రెడ్డినీ ప్రతీ ఒక్కరు ఆత్మీయంగా పరిచయం చేసుకొని మండలంలో విధులు సక్రమంగా నిర్వహించి శాంతి భద్రతలను కాపాడి మెరుగైన పరిపాలనా అందిస్తారు అని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతకు ముందు శాలువ కప్పి పూల మాలతో మండల వైసిపి కుటుంబ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మురిడి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ ధర్మ కర్త పద్మనాభ రెడ్డి, వైస్ ఎంపిపి బళ్లారి లింగప్ప,గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, రుద్రేష్, వన్నురస్వామి, కల్యం నాగరాజు, పరమేష్, కాదలురు హానుమంత రెడ్డి, శివ రామరెడ్డి, మల్లికేతి మల్లికార్జున, గంగన్న, భొమ్మన్న, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్,శివలింగ, సుజి మహేష్, ఎర్రిస్వామి, గోవింద, తిప్పేస్వామి, వైసిపి నాయకులు మైనార్టీ నాయకులు రహంతుల్ల, గొల్ల సురేష్, నల్ల బండ్ల వంద్రప్ప, ఈశ్వర రెడ్డి, నాగయ్య, వెంకటేశ్ రెడ్డి, హెచ్‌కె హనుమంతరెడ్డి, రామన్న, భీమరెడ్డి, ఖాసింపుర, జిల్లా యూత్ కార్యదర్శి లోకేష్, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

## థైరాయిడ్, హార్ట్ డిసీజ్‌తో బాధపడుతున్న మహిళకు ఇన్ఫినిటి ట్రస్ట్ ద్వారా సరుకులు, ఆర్థిక సాయం అందజేత



శెట్టూరు, మేజర్ న్యూస్ : కుందుర్పి మండలం కదరంపల్లి గ్రామానికి చెందిన గాయత్రి థైరాయిడ్ మరియు హార్ట్ డిసీజ్ తో బాధ పడుతున్నారు. ఇద్దరు పిల్లలు కలరు ఆమె అనారోగ్యం కారణంగా కనీసం ఇంట్లో ఆహారానికి జరగడం కూడా భారమైంది. ఈ విషయం ఒక లోకల్ యూట్యూబ్ ఛానల్ చూసిన ఎన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం చేయాలి అని సంకల్పించి అలాగే దాదాపు 8000 రూపాయలు విలువ చేసే మూడు నెలలకి సరిపడా సరుకులు ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ సొంత నిధులతో ఇచ్చారు. అలాగే ఆమె ఆరోగ్యానికి సంబంధించి మందుల కోసం 10,000 వేల రూపాయల ట్రస్టు నుండి సహాయం అందించారు. ఈ చెక్ ను ఛైర్మెన్ బద్దె నాయక్ చేతులు మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమంలో ఛైర్మెన్ బద్దె నాయక్‌తో పాటు ప్రముఖ రచయిత ఆది, ఆంధ్ర తిప్పేస్వామి, ఉపాధ్యాయులు రాము, సాయినాథ్ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని రోడ్డు ప్రమాద బాధితుల ఆందోళన

### ఉరవకొండ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత






ఉరవకొండ, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలంటూ నియోజకవర్గంలోని విడపనకల్ కు చెందిన గ్రామస్తులు బాధితుల తరఫున ఉరవకొండ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించడంతో సోమవారం అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. గత ఆదివారం ఉరవకొండ మండలం లోని బూదగవి వద్ద మోటార్ బైకును కారు ఢీకొని రామాంజనేయులు, రాజు మృతి చెందారు. మృతులు విడపనకల్లు గ్రామానికి చెందినవారు కావడంతో బాధిత కుటుంబాలకు న్యాయం చేసి ఆదుకోవాలని విడపనకల్లు వాసులు పోలీసులను కోరారు. కారు యజమాని అనంతపురం కు చెందినవారు కావడం, వారు స్టేషన్కు రాకపోవడంతో బాధితులు మృతదేహాలకు శవ పరీక్షలు జరుపుకుండా అడ్డుకున్నారు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. బాధితులు పోలీస్ స్టేషన్ ను ముట్టడించడంతో పోలీసులతో వారికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్లోకి దూసుకెల్లడానికి బాధితులు గేట్లను బాదారు. దీంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీస్ బయటికి రాకపోవడంతో స్టేషన్ ముందు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి వాహన రాకపోకలను స్తంభింప చేశారు. చివరికి పోలీసులు సముదాయించి బాధితుల తరఫున కొంతమందితో కలిసి సంప్రదింపులు జరిపారు. బాధితుల కుటుంబాలకు న్యాయం చేస్తామని చెప్పడంతో వారు మృతదేహాల పోస్టుమార్టంకు అంగీకరించారు. వైద్యులు శవ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను బాధితులకు అప్పగించారు.

### మాదిగలను విస్మరిస్తే ఓటు ద్వారా

## తగిన మూల్యం చెల్లించక తప్పదు

రాయదుర్గం టౌన్ న్యూస్ :

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం రాయదుర్గం పట్టణం వినాయక సర్కిల్ నందు నిర్వహించి తలపెట్టిన మహాధర్న కార్యక్రమం విజయవంతమైనది. గుమ్మగట్టు మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి సతీష్ మాదిగ అధ్యక్షతన జరిగింది. రాయదుర్గం నియోజకవర్గం నుంచి వివిధ గ్రామాలు మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 40 వేల ఓట్ల శాతం ఉన్న ఎస్సీని జనాభాకు కనీసం ఒక అంబేద్కర్ భవనానికి విగ్రహానికి స్థలం కేటాయించలేకపోవడం దుర్మార్గమన్నారు. మా మీద దాడులు దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని నియోజకవర్గం వ్యాప్తంగా అధిక సంఖ్యలో నమోదవుతున్నాయన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నటువంటి రుణాలు వెంటనే మంజూరు చేయాలని అంబేద్కర్ భవనం కూడా ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ బి సి డివర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ నాయకత్వం 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కనీసం వర్గీకరణ పైన ఊసేత్తుక



పోవడం చాలా దారుణమని రాబోయే రోజుల్లో మాదిగల ఓట్లతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు. ఈ నియోజకవర్గంలో వెంటనే అంబేద్కర్ భవనానికి విగ్రహానికి స్థలం కేటాయించాలని వివిధ గ్రామాల్లో ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి మౌలిక వసతులు సత్వరమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏ టి ఎల్ గోవిందు మాదిగ. బొమ్మక్కపల్లి తిప్పేస్వామి, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్నప్ప, జిల్లా కళా మండలాధ్యక్షుడు నరసింహులు, తాలూకా అధ్యక్షులు వన్నూరు స్వామి. ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవిందు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ అధికార ప్రతినిధి వెంకటేశులు,తాలూక ప్రధాన కార్యదర్శి సిరిగే దొడ్డి తిప్పే స్వామి, పట్టణ అధ్యక్షుడు మనోహర్ .పట్టణ ప్రధాన కార్యదర్శి ఏసఫ్.రాయదుర్గం మండల అధ్యక్షుడు వన్నూరు స్వామి. ఉపాధ్యక్షులు కనేకల్ నగేష్.గ్రామ దట్ల వండరప్ప.కోటి.డి. హీరే హాల్ శివరాజు. ఉపాధ్యక్షుడు సుధాకర్ ప్రధాన కార్యదర్శి మల్లేష్. మెచ్చిరి రాము, మర్రి స్వామి.రాయదుర్గం మండల నాయకుడు రాసి. నగేష్.రమేష్. గోపులాపురం నాగరాజు.శివ. కలేకుర్తి రమేష్. కనేకల్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్. కలుగోడు రాము తదితరుల పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

### ఏడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వినతి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామీణ తాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులకు గత ఏడు నెలల కాలంగా వేతనాలు చెల్లించకపోవడంతో తమ జీవనం ఇబ్బందిగా మారిందని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం కార్మికులు స్పందన లో భాగంగా సంబంధిత వినతి పత్రాన్ని రెవెన్యూ సీనియర్ సహాయకులు సాయి వంశీకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత గుత్తేదారు ఏడు నెలలు వేతనాలతో పాటు, ఇ పి ఎఫ్, ఇ యస్ ఐ చెల్లించడం లేదని తెలిపారు. వేతనాలు సక్రమంగా చెల్లించకపోవడంతో తమ కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల వేతనాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఇపిఎఫ్, ఇయస్‌ఐ సక్రమంగా అమలు చేసే విధంగా



ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నామని వెంటనే వేతనాలు పెంచి తమను ఆదుకోవాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత ఐదు రోజులుగా విధులు బహిష్కరించినట్లు గుర్తు చేశారు. వెంటనే ఏడు నెలల బకాయి వేతనాలను చెల్లించి, రెండేళ్ల పెండింగ్ ఈ పి యఫ్ చెల్లించాలన్నారు. ఇ యస్ ఐ ప్రమాద బీమా కల్పించాలని, కార్మికులను ఆప్కాబ్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె. శ్రీనివాసులు, ఎం. త్యాగమూర్తి, జి. రామాంజనేయులు, సి. కేశవ్, ఎస్. చిన్న బాబు, కె. మల్లికార్జున పాల్గొన్నారు.



## తాగునీటి పథకంపై అంతులేని తాత్సారం

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి రక్షిత తాగు నీటిని అందించాలన్న సంకల్పం వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేటికి నెరవేరలేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తన 50వారాల సేల్ఫీ ఛాలెంజిలో భాగంగా డీ.హిరెహాల్ మండలం, ఓబులాపురం గ్రామంలో టిడిపి హయాంలో భూమి పూజ చేసిన ఇంటింటికీ కొళాయి పథకంపై సోమవారం ఆయన 43వ సేల్ఫీ వీడియోను విడుదల చేశారు. పల్లెల్లో ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందించేందుకు రూ.191 కోట్లతో ఈ పథకాన్ని టిడిపి హయాంలో మొదలు పెట్టామన్నారు. అప్పట్లో పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ అనంతపురం జిల్లాలో ఎంపిక చేసిన నియోజకవర్గాలకు రూ.1900కోట్లు మంజూరు చేశారన్నారు. టిడిపి హయాంలో శంఖుస్థాపన చేసిన ఈ పథకం నాలుగున్నరేళ్లు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఓబులాపురం గ్రామంలో ఇప్పటికీ ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడిని నివారించలేని అసమర్థ సీఎం. జగన్ రెడ్డి అని కాలవ విమర్శించారు. ఈ ఏడాది వేసవి రాకముందే గ్రామాల్లో తాగు నీటి సమస్య తాండవిస్తోందన్నారు. నిర్వహణ లోపం వల్ల ఉన్న నీటి పథకాలు సక్రమంగా పనిచేయడం లేదన్నారు. తాను రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే ఈపథకాన్ని పూర్తి చేసే వాడినన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో టిడిపి - జనసేన కూటమి గెలుపు తథ్యమన్నారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు తిరిగి పూర్తి చేస్తామని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## కుందుర్పి తహశీల్దార్‌గా హనుమంతు



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండల నూతన తహశీల్దార్ గా హనుమంతు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న విజయకుమారి వైయస్సార్ జిల్లాకు బదిలీ కావటంతో చిత్తూరు జిల్లా యాదమరిలో విధులు నిర్వహిస్తున్న హనుమంతు కుందుర్పి తహశీల్దారుగా సోమవారం డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి నుండి పదవి బాధ్యతలు చేపట్టారు.

### నూతన వాల్మీకి విగ్రహ నిర్మాణానికి

## రూ.25,232ల విరాళం

### ప్రతి గ్రామంలో వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం - మండల కన్వీనర్ వన్నూరు స్వామి



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : నూతన వాల్మీకి విగ్రహ నిర్మాణానికి రూ.25232లను వైసిపి మండల కన్వీనర్ వన్నూరు స్వామి, కళ్లెం సురేష్, కళ్లెం గ్రామ సర్పంచ్ భర్త నాగరాజ్ విరాళం అందజేశారు. మండల పరిధిలోని ఎంపీపీ పవిత్ర వన్నూరు స్వామి ఆధ్వర్యంలో కాదాలూరు గ్రామం లో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి నగదును కాదలూరు వాల్మీకి కులస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వన్నూరు స్వామి, ఎంపీపీ పవిత్ర, ఎంపిటిసి సురేష్, నాగరాజు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు కృషి చేస్తూ ప్రతి గ్రామంలో వారికి మీకు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారు అన్నారు. రాయదుర్గం ఇంచార్జ్ మెట్టు గోవిందరెడ్డి, గౌని ఉపేందర్ రెడ్డి సహాయ సహకారంతో మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వాల్మీకి కులస్తులకు ఆరాధ దేవుడైన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని నిర్మాణానికి కృషి చేస్తామని వారు అన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు నీలమయ్య, రవీంద్ర, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 364 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావివ్వరాదని, గడువులోపు అర్జీలను నిత్యం మానిటర్ చేస్తూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మళ్లీ రీఓపెన్ కాకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, అర్జీదారున్ని సంప్రదించి అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, వెప్మా పీడీ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఎల్డిఎం సత్యరాజ్, డీపీఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రమణ్యం, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఏపీఎస్పీడీసీఎల్ ఏడి వివేకానంద స్వామి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిటిసి వీర్రాజు, డిఎల్డివో ఓబులమ్మ, డిఎస్ఓ శోభారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసిపి పతనం ఖాయం

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల వైసిపి పతనాన్ని కోరుకుంటున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.సోమవారం ఉదయం పట్టణంలోని 7,8వ వార్డులీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. చేనేత వర్గానికి చెందిన ముఖ్యులను కలిశారు. వచ్చే ఎన్నికల్లో చేనేత వర్గాల వారి మద్దతు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం – జనసేన కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా ఆకాంక్షిస్తున్నారన్నారు. తాను నియోజకవర్గంలో ఎక్కడ పర్యటించినా అన్ని వర్గాల ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో సర్వనాశనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం మళ్లీ చంద్రబాబును గెలిపించడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 1994లో తెలుగుదేశం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సృష్టించిన ప్రభంజనం 2024లో పునరావృతం కాబోతుందని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో వైసిపి సింగల్ డిజిట్ కే పరిమితం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబును, రాయదుర్గంలో తనను గెలిపించడానికి శాయశక్తుల కృషి చేస్తామని చేనేతలు స్పష్టం చేస్తున్నారన్నారు. గతంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడంతో పాటు మరిన్ని మంచిపనులు చేస్తానని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి డబ్బిడీ శివ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముదిగల్లు జ్యోతి,రాష్ట్ర కూర్ని సాధికారిత కన్వీనర్ టంకశాల హనుమంతు, జనసేన ఇంఛార్జి మంజునాథ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ యు. హనుమంత రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, ,మెకానిక్ మల్లీ, డబ్బిడి నాగరాజు, మాజీ వైస్ చైర్మన్ కడ్డిపుడి మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిపై పత్తి కుటుంబం చెరగని ముద్ర !!

**పుట్టపర్తి టౌన్, మేజర్న్యూస్ :** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి నియోజకవర్గ పై గత మూడు దశాబ్దాలుగా పత్తి కుటుంబం చెరగని ముద్ర వేసుకుంది. 2003లో విద్యుత్ శాఖలో జిల్లా అకౌంట్స్ ఆఫీసర్గా పని చేస్తున్న పత్తి చలపతి అత్యంత సమీప బంధువు, అప్పటి రాజ్యసభ సభ్యులు సి. రామచంద్రయ్య సూచనల మేరకు ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్నా విఆర్ఎస్ ప్రకటించి టిడిపిలో చేరారు. ఆయనతో పాటే పత్తి చంద్రశేఖర్ రాజకీయ ఓనమాలు దిద్దారు. నియోజకవర్గ పునర్విభజన నేపథ్యంలో టిడిపి ముఖ్య నేతగా పత్తి చలపతి వ్యవహరిం చారు. 2008 లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించడంతో మెగా కుటుంబంతో ఉన్న సత్సంబంధాల కారణంగా ప్రజారాజ్యం పార్టీలో చేరారు. పిఆర్పిలో పత్తి చలపతికి సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు. యువకుడు ఉత్సాహవంతుడైన పత్తి చంద్రశేఖర్కు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చిరంజీవి బాధ్యతలు అప్పగించారు. అనంతర పరిణామ క్రమంలో జనసేన పార్టీ ఆవిర్భవించడంతో పత్తి చంద్రశేఖర్ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు నడుంబిగించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ నిర్మాణానికి వడివడిగా అడుగులు వేశారు. 2019 ఎన్నికల్లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలిచి పత్తి చలపతికి పుట్టపర్తి టికెట్ ఇచ్చారు. ఆ సమయంలో అమడగూరు మండలం గుండు వారి పల్లి గ్రామంలో పవన్ కళ్యాణ్ ద్వారా సభ నిర్వహించారు. ఆ తర్వాత జనసేన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గా సమర్థవంతంగా పనిచేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్కు అవకాశం కల్పించారు. నాటి నుంచి నిత్యం పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తూ పార్టీ శ్రేణులకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. తాజాగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం టికెట్ జనసేనకు వస్తే పత్తి చంద్రశేఖరే అభ్యర్థి అన్నది ఎవరు కాదనలేని సత్యం అంటున్నారు విశ్లేషకులు.





2018లో పుట్టపర్తి నియోజక వర్గం అమడుగూరు మండలం గుండు వారిపల్లి సభలో నిర్వహించిన సమావేశానికి పత్తి చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు హాజరైన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్

### జనసేన శ్రేణుల మనోభావం..

**పుట్టపర్తి నియోజకవర్గంలో పత్తి చంద్రశేఖర్ కుటుంబానిది నిన్న మొన్నటి ప్రస్థానం కాదు. దాదాపు మూడు దశాబ్దాలుగా పుట్టపర్తి నియోజకవర్గంతో ఉన్న అనుబంధం.** పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, ఓడిసి, అమడుగూరు, నల్లమడ మండలాల్లో పత్తి చంద్రశేఖర్ కు బలమైన పట్టుంది. ముఖ్యంగా పార్టీ కార్యకర్తల్లో ఆయన పట్ల ఆదరాభిమానాలు కలిగి ఉండడం విశేషం. కార్యకర్తలకు అండగా నిలిచే నాయకుడిగా పత్తి చంద్రశేఖర్ ఉండడంతో పొత్తు ధర్మంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ టికెట్ జనసేనకు వస్తే పత్తి చంద్రశేఖరే గాజు గ్లాస్ అభ్యర్థి అంటూ కార్యకర్తలు తమ మనోభావాలను బాహాటంగానే వ్యక్తపరుస్తున్నారు. వివాదారహితుడు కావడం.. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు వీర విధేయులుగా పత్తి చంద్రశేఖర్ కు పేరు ఉండడంతో ఆయనకు తప్ప మరొకరికి అవకాశం లేదని కుండబద్దలు కొడుతున్నారు జన సైనికులు. ఏదేమైనా నేడో రేపో మహా అంటే ఈ వారంలోపు విడుదల కాబోయే జనసేన జాబితాలో పుట్టపర్తికి అవకాశం వస్తే పత్తి చంద్రశేఖర్ పేరు ప్రథమ స్థానంలో ఉంటుందనడంలో సందేహం లేదన్నది కార్యకర్తల ఉద్ఘాటన.

### కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ.. ఆర్థిక చేయూతనందిస్తూ..



జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ జనసేన కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటారు. వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ.. అవసరమైన సందర్భంలో ఆర్థిక చేయూతనందిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. నిత్యం వారికి అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా... ముందుండి పోరాడుతున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలలో కార్యకర్తలను అధికార పక్ష నేతలు ఇబ్బందులకు గురి చేస్తే స్వతహాగా లాయర్ అయిన పత్తి చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్లకు సైతం వెళ్లి వాగ్వివాదానికి దిగేవారు. కార్యకర్తలకు ఏం జరిగినా సహించేది లేదని కాపు కాస్తున్నారు.

**పుట్టపర్తి నియోజకవర్గ టికెట్ జనసేనకు వస్తే పత్తి చంద్రశేఖరే అభ్యర్థి..**

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గుత్తి, మేజర్ న్యూస్ :** అభివృద్ధి పథకంలో బాగంగా చేట్మేపల్లి నుండి బేతాపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి గుంతకల్లు శాసన సభ్యులు వై వెంకటరామిరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. రోడ్డు గుంతలు పడి ప్రజల ఇబ్బందులు పడుతున్న దృష గతంలో రోడ్డు నిర్మాణం చేపడతమని ఇచ్చిన మాట కోసం రూ.63లక్షల నిధులతో చేట్నేపల్లి నుండి బేతాపల్లి వరకు బిటి నిర్మాణం భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతల అభివృద్ధి కోరకు ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రజల ఆభ్యన్నతకు అనేక సంక్షేమ పథకలు ప్రవేశ పెట్టిన ఘనత జగన్ మెహన్రెడ్డి కి దక్కుతుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ మురళీధర్, యంపిపి గాండ్లపాటి, విశాలాక్షి, మునిసిపల్ చైర్ పర్సన్ వన్నూర్ భీ, వైసీపీ సీనియర్ నాయకులు క్రషర్ మదుసూధన్ రెడ్డి, సివి రంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గురుప్రసాద్ యాధవ్, 1 వార్డు కౌన్సిలర్ రూతమ్మ, బేతాపల్లి సర్పంచ్ చిన్న అంజినేయులు, ఊటకల్లు సర్పంచ్ లాహిరి రెడ్డి, కౌన్సిలర్లు ఫరూక్, వరధరాజులు, వెంకట సుబ్బయ్య, వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ యాధవ్, వెంకటేశ్వరరెడ్డి తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్కే అద్వానీకి భారతరత్న ఇవ్వడం దేశానికి గర్వకారణం

#### – బిజెపి జిల్లా సీనియర్ నాయకులు దాసరి రామ్మూర్తి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దాసరి రామ్మూర్తి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కురవృద్ధుడు ఉక్కుమనిషి మాజీ ఉప ప్రధానమంత్రి లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్న అవార్డు రావడం ఈ దేశానికే గర్వకారణం అని అన్నారు. ఇటువంటి నిస్వార్థ నాయకునికి భారతరత్న అవార్డుతో సత్కరించడం నిజంగా ప్రతి ఒక్క భారత పౌరుడు హర్షించదగ్గ విషయమని అన్నారు. భారతీయ జనతా పార్టీలు కుల మత వర్ణ ప్రాంత భాష సామాజిక వర్గాలకు అతీతంగా దేశం కోసం ధర్మం కోసం సిద్ధాంత పరంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే ప్రతి ఒక్క నాయకునికి భారతీయ జనతా పార్టీలో గుర్తింపు ఉంటుందని దానికి ఎల్కె అద్వానీనే నిదర్శనం అని అన్నారు.

### మీకు అండగా ఉంటా నన్ను గెలిపించండి

#### – మెట్టు గోవిందరెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ప్రజలకు అందుబాటులో ఉండి, దుర్గం అభివృద్ధికి పాటుపడుతానని నన్ను ఆశీర్వదించాలని మెట్టు గోవిందరెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన హామీలన్నీ ప్రజలకు నెరవేర్చారని, రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి త్వరలో అనంతపురం లో జరిగే సిద్ధం సభకు మండల పరిధిలోని ప్రజలు కార్యకర్తలు సభలో పాల్గొని విజయం చేకూర్చాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను సన్మానించిన వైసీపీ నాయకులు..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని బుక్కపట్నం సచివాలయం పరిధిలో ఇటీవల జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఎంపికైన కబడ్డీ జట్టు సోమవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో క్రీడాకారులను ఘనంగా దుశాలవాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జగనన్న రాష్ట్రస్థాయిలో క్రీడాకారులను వెలుగు తీయడానికి ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి నుండి దేశ స్థాయికి క్రీడాకారులు తయారు చేయడమే భాగంగా కార్యక్రమం కొనసాగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి గోవర్ధన్ రెడ్డి ఈ ఓ ఆర్ డి ఇంద్ర బాల పెయింటర్ వెంకటేష్ పిడి నాగరాజు ఉపాధ్యాయులు గొర్ల రవిచంద్ర కోచ్ శ్యామ్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లు డిఎస్సీ విడుదల చేయకుండా నిరుద్యోగులను దగా చేసిన సీఎం జగన్

### – జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేస్తానని నిరుద్యోగులను నమ్మించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నయవంచన చేశారని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మందికి పైగా నిరుద్యోగులు ఉంటే గతంలో ప్రతి ఏడాది డీఎస్సీ విడుదల చేస్తామని, మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ సంవత్సరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కేవలం 6100 పోస్టులకు డీఎస్సీ విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. పైగా 12 సంవత్సరాల క్రితం రద్దు చేసిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి అమలు చేసే విధంగా పేర్కొనడం ఆయనకు నిరుద్యోగుల చిత్తశుద్ధిని తెలుపుతోందన్నారు. నియంత పోకడలతో సైకో ఆలోచనలతో సీఎం జగన్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జనసేన టిడిపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేస్తామని, చిత్తశుద్ధి కమిట్మెంట్ కలిగిన పవన్ కళ్యాణ్ ద్వారానే నిరుద్యోగుల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కావున ప్రజలు జనసేనను ఆదరించి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ఆశీర్వదించాలని టి.సి.వరుణ్ విజ్ఞప్తి చేశారు.

## గార్లదిన్నె ఎస్ఐగా గౌస్ బాధ్యతల స్వీకరణ



గార్లదిన్నె మేజర్ న్యూస్ : గార్లదిన్నె నూతన ఎస్ఐగా గౌస్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సాగర్ తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లారు. అనంతరం ఎస్ఐ గౌస్ కు పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ చట్టం ప్రకారం ప్రజ లందరికీ న్యాయం చేస్తానని, శాంతిభద్ర తలుకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## రత్నాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన ఎం. అంజయ్య శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు ఆర్ జె రత్నాకర్ ను కలిశారు. సోమవారం రత్నాకర్ గృహం లో ఆయనకు పుష్పాలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు రత్నాకర్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి పట్టణంలో చేపట్టవలసిన మౌలిక వసతులు గురించి చర్చించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు వస్తుంటారని, ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు రాకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించినట్లు ఆయన తెలిపారు. పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య, వీధి దీపాలు, డ్రైనేజీ, సానిటరీ తదితర సమస్యలు లోపించకుండా చూడాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ , పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టు కోసం కాంగ్రెస్.. పరువు కోసం వైసిపి యత్నం





**మడకశిర మేజర్ న్యూస్ :** త్వరలోజరగబోవుశాసనసభ ఎన్నికల పోరులో బలహీన పడ్డ కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు నింపుకొని పట్టుకోసం ప్రాకులాడుతుంటే, మరో పక్క పాలక వైకాపా పరువు కోసం యత్నించేందుకు సన్నద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మడకశిరలో రాజకీయవేడి రాజేసుకుంటున్నది. ఇది ఇలా ఉండగా టిడిపి అభ్యర్థి ఎంపికలో అధిష్టానం తలమునుకలవుతూ ఉంటే ఆశావాహులు మాత్రం అమరావతి చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ పెద్దల శ్రేణుల మొదటి చూపు మడకశిర వైపే చూస్తోంది. ఎందుకంటే రాజకీయ దురందుడుగా ఖ్యాతి గడించిన సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి సొంత నియోజకవర్గమైన మడకశిర కావడంతో కాంగ్రెస్ అధిష్టానం మడకశిర వైపే దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే రాజీవ్ పల్లె బాట కార్యక్రమం ద్వారా, ఇందిరమ్మ రాజ్యం కోసం నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే నేడు అదే కార్యక్రమాన్ని ఆమె తనయురాలు ప్రస్తుత పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మడకశిర నుండి శ్రీకారం చుట్టడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని కలలు కన్న సాకారాన్ని నెరవేర్చడం కోసం షర్మిల రెడ్డి కృత నిశ్చయంతో విస్తృతంగా పర్యటన చేపడుతున్న నేపథ్యంలో ఆమె సోమవారం (5 న ) రావాల్సి వుండగా అని వార్య కారణాల దృష్ట్యా మడకశిరకు రావాల్సిన ఆమె కాస్త ఆలస్యం అయిన రావడం ఖాయం. ఈ నేపత్యంలోనే పాత కాపులను సొంత గూటిలోకి ఆహ్వానిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసుకుంటు పోతు పాలక సర్కారుపై ప్రశ్నలు ఎక్కు పెడుతూ ఎన్నికల శంఖారావానికి నాంది పలికింది. ఇందులో భాగంగానే షర్మిల రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. ఇప్పటికే సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో తాలూకాస్థాయి సమావేశాన్ని నిర్వహించి గతి తప్పిన రాజకీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో "మళ్లీ మడకశిర "అన్న నినాదంతో ముందుకు వెళ్లడానికి కాంగ్రెస్ సమాయత్తమవుతోంది. ఇదిలావుండగా ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో మడకశిరలో కాంగ్రెస్ పార్టీ విజయ తనం ఎగరవేసి రాష్ట్రంలోనూ పట్టు బిగించి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలన్న దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతున్నట్లు గోచరిస్తోంది. మరోవైపు వైకాపా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అవినీతి ఆరోపణల నేపథ్యంలో అధిష్టానం కొత్త అభ్యర్థికి అతి సామాన్యుడు, ఉపాధి హామీ దినసరి, అయినటు వంటి సామాన్యమైన క్షేత్రస్థాయి కార్యకర్త అయినటువంటి ఈరలక్కప్ప ను మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించి అంగ బలం, ఆర్థిక బలం, లేని ఒక సామాన్య వ్యక్తికి వైకాపా టికెట్ ఇవ్వగలదని టిడిపికి సవాల్ విసిరినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఇదిలా వుండగా తనకే టికెట్ వస్తుందని మభ్యపెడుతు వస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి చర్యలకు చెక్ పెడుతూ స్పష్టమైన ఆదేశాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనలో వెలువరిస్తూ ఈరలక్కప్పను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రావడం విదితమే. అంతేకాకుండా మంత్రి ఐదు మండలాల్లోనూ పర్యటించి అసమ్మతి నేతల వద్దకు ఈరలక్కప్పను వెంటబెట్టు కొని వెళ్లి మరి ఇతనే మీ అభ్యర్థి, వాజ్పాయ్ లాగా సహాయ సహకారాలు అందించగల మనస్తత్వం కలవాడని ఇతన్ని ఆదరించి అందలం ఎక్కించాలనీ బహిరంగ సభల్లో ప్రసంగిస్తు, వైకాపా పాలన తీరు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలతో దిశా నిర్దేశం చేస్తూ రెండోసారి గెలిచి పరువు దక్కించుకోవాలని వైకాపా విశ్వప్రయత్నం చేస్తున్నదని తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రి పెద్దిరెడ్డి మడకశిరలో రాకతో చాలా మంది అసమతి నేతలను ఒక్కతాటిపై తీసుకువచ్చి పార్టీని గట్టెక్కిం చగలరన్న నమ్మకాన్ని కలిగించగలిగారు. ఈ రేండు పార్టీలకు తామేమి తక్కువ కాదన్న తీరులో మడకశిరలో పట్టు కోసం రఘువీరారెడ్డి ,షర్మిల తో పాటు రాష్ట్ర పెద్దలందరూ కూడా విచ్చేసి ప్రయత్నిస్తూ ఉంటే వైకాపా స్థానిక నేతల్లోనే ఆత్మస్థైర్యాన్ని నింపుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమాలోచనలు జరుపుతూ, సమీక్షిస్తూ వైకాపాలో మనోధైర్యాన్ని పెంపొందిస్తూ మరో మారు వైకాపా జెండా ఎగర వేయడానికి జవసత్వాలు అందిస్తు రావడం పార్టీ నేతల హడా హుడీతో ఎన్నికల కాక రేపుతున్నాయి.

## ప్రజాసేన హక్కుల పోరాట సమితి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

### – ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈ నెల 8న ఆల్ ఇండియా ప్రజా సేన హక్కుల పోరాట సమితి (పి హెచ్ పి ఎస్) 7 వ వార్షికోత్సవాన్ని అనంతపురం నగరం లో జరుగుతాయని ముక్కోటి అంబిక సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పి హెచ్ పి ఎస్ వార్షికోత్సవ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పీహెచ్పీఎస్ ఆవిర్భావం నుంచి ప్రజల కోసం పనిచేస్తుందని కొనియాడారు. ఆ సంఘం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని దంపెట్ల శివ తెలిపారు. 8న జరిగే కార్యక్రమానికి ట్రస్ట్ తరుపున భోజన సదుపాయం కలిపిస్తామని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ కి సన్మానం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం బదిలీపై వెళుతున్న తహశీల్దార్ ఎస్.కే హమీద్ భాషను డిప్యూటీ తహశీల్దార్ బి.రవి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సాధారణ బది లీల్లో భాగంగా చెన్నెకొత్తపల్లి తహశీల్దార్ గా ఎస్.కె. హమీద్ బాషా బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఆనంద్, వీఆర్వోలు,సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యక్తి ఆత్మహత్య..

**–తన మృతికి కోకోకోల ఏజెన్సీ నిర్వాహకుడే కారణమంటూ సెల్ఫీ వీడియో**

**– జిల్లా వ్యాప్తంగా వైరల్ అయిన వైనం**

**– చికిత్స పొందుతూ మృతి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని బైపాస్ రోడ్డులో కోకా కోలా ఏజెన్సీలో విధులు నిర్వహించే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తాడపత్రి పట్టణానికి చెందిన రంగనాయకులు (37) అనే వ్యక్తి గత కొన్నేళ్ల నుంచి అనంతపురం నగరంలో ఉంటూ కొకకోల ఏజెన్సీలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఏజెన్సీ యజమాని పెడుతున్న వ్యాపార ఒత్తిడిని తట్టుకోలేక శుక్రవారం సెల్ఫీ వీడియోను చిత్రీకరించి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వ్యాపారానికి సంబంధించి యజమాని ఒత్తిడి తెచ్చి 20% నష్టానికి మొత్తం వ్యాపారాన్ని నిర్వహించానని తనను పూర్తిగా నష్టం వచ్చేలా తనపై ఒత్తిడి తీసుకువచ్చాడని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో శుక్రవారం ఉదయం తాను అనుభవించిన బాధలను వివరిస్తూ సెల్ఫీ వీడియోలు చిత్రీకరించి తనకు చెందిన సోషల్ మీడియాలో పెట్టాడు. ఏజెన్సీ నిర్వాహకుడి ఒత్తిడి కారణంగానే తాను తన భార్య కు అబార్షన్ చేయించినట్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తాను నష్టం వచ్చిన వ్యాపారం కొనసాగించమని తీవ్ర వత్తిడి చేసినట్లు కన్నీరు మున్నీరగా విలపించి వీడియో చిత్రీకరించాడు. దీంతో శుక్రవారం అతను పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలిం చారు. శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని బయటికి తెలియకుండా రాజకీయ నాయకుల వత్తిడితో విషయం బయటికి రాకుండా సదరు ఏజెన్సీ నిర్వాహకుడు ఈ వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశానికి సంబంధించి కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు కూడా అతనికి వత్తాసు పలికారని ఆరోపణలు ఉన్నాయి. వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ప్రభుత్వం చేయూతగా ఉండి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆపన్న హస్తము అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేతల సమస్యలను, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల యొక్క పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దృష్టికి తీసుకొని వెళ్లానని, పట్టణములో 15 మంది ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఒక్కొక్క చేనేత కుటుంబానికి రూ.5,00,000ల చొప్పున మంజూరైన పరిహారపు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. తురుత చేనేత ఇళ్ల వద్దకు వెళ్లి వారి యొక్క యోగ క్షేమాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వం ద్వారా వచ్చిన పరిహారపు చెక్కులను వారికి పంపిణీ చేస్తూ అధైర్య పడవద్దని ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ఇంటికి వచ్చి పరిహారపు చెక్కులు ఇవ్వడం పట్ల బాధితులు ఎంతో సంతోషిస్తూ ముఖ్యమంత్రి కు, మీకు (ఎమ్మెల్యేకు) రుణపడి ఉంటామని వారు ఉద్వేగంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పరిహారపు చెక్కులు అందుకున్న వారిలో శాంతినగర్కు చెందిన గుడిపాటి ఆనంద్, రాజేంద్రనగర్ చెందిన వీరాంజనేయులు, సత్యసాయి నగర్ కు చెందిన లేటు నారాయణస్వామి, కేతిరెడ్డి కాలనీకి చెందిన ఈశ్వరయ్య, వెంకటరాముడు ,శివానగర్కు చెందిన పుట్లూరు మురళి, శాంతినగర్కు చెందిన మాదన లక్ష్మి, రామ్ నగర్కు



చెందిన చింతా జగదీష్, చంద్రబాబు నగరకు చెందిన లక్ష్మీకాంత్, సిద్దయ్య గుట్టకు చెందిన జింక హరీష్, శారదానగర్ కు చెందిన సాకె గంగాధర్, పార్థసారథి నగర్ కు చెందిన దామోదర్, రాంనగర్ కు చెందిన పూజారి రాములు, ఉన్నారని వారు తెలిపారు. అంతేకాకుండా బాధిత కుటుంబాల పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని వారికి తెలిపారు. చదువుకు సంబంధించి ఏ సాయం కావాలన్నా నేరుగా తన ఇంటి వద్దకు రావాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు జింక కంబగిరి, కాచర్ల అంజి, చాంద్ భాషా, బాల్ రెడ్డి, కత్తే పెద్దన్న, బడన్నపల్లి కేశవరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కష్టపడి టిడిపి విజయానికి కృషి చేద్దాం

**- హిందూపురం పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**

**రామగిరి మేజర్ న్యూస్:** కష్టపడి పనిచేసి టిడిపి విజయానికి కృషి చేద్దామని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు పిలుపునిచ్చారు సోమవారం రామగిరి మండలంలోని గంతిమర్రి పంచాయితీలో మాజీ మంత్రివర్యులు పరిటాల సునీత ఆదేశాలమేరకు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు కార్యకర్తలు సేనికుల్లా అప్రమత్తంగా ఉండాలని గంతిమర్రి కుంటిమద్ది పంచాయతీలలో క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లతో, మరియు సాధికార సారధులతో, సమావేశంలో ఓటర్ జాబితా నుంచి పోలింగ్ వరకు



ముందుండి పోలింగ్ సమయం లో కూడా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య మండలం క్లస్టర్ శివకుమార్, మండల కన్వీనర్ సుధాకర, మండల ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, మాజీ ఎంపీపీ పరంధమయాదవ్, తెలుగు యూవత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు,శంకర్, యూనిట్ ఇంచార్జు అక్కులప్ప ఈశ్వరయ్య, గంతి మర్రి కుంటిమద్ది గ్రామ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి,ఆనంద్ నాయకులు బాలరాజు నారాయణస్వామి, కొండారెడ్డి, వడ్డీ వెంకటేష్, చెంద్రాయుడు, ఆనంద్ రఘురాములు చంద్ర మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# నేడు పట్టణంలో నీటి సరఫరా బంద్

**- మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో మంగళవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నీటి సరఫరాను బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ్మాపురం వాటర్ వర్క్స్ నుండి



పిలితేషన్ ప్లాంట్ కు వచ్చే పైపులైన్ సుబ్బారావు పేట గ్రామం దగ్గర లీకేజీ కు గురి కావడం వలన, నీరు భారీగా వృధా అవుతున్నది అని తెలిపారు. కావున పైప్ లైన్ మరమ్మత్తుల కోసం వేగవంతంగా చేయాల్సి ఉన్నందున పట్టణంలో నీటి సరఫరాను ఆపివేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు సహకరించవలసినదిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ- సత్యనారాయణ, ఏ ఈ- హరీష్ పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో కనిపించని అభివృద్ధి

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఈ ప్రభుత్వంలో ప్రజల కష్టాలతో, విద్యావంతులకు ఉద్యోగాలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పెనుకొండ పట్టణంలో కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. చివరి బడ్జెట్ వచ్చినా కనీస సాగునీటి ప్రాజెక్ట్ ల మైంటెనెన్సు అమలుకు నోచుకోని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని, రాయలసీమ లో నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు, రైతాంగం కోసం సాగునీటి ప్రాజెక్ట్ లు, సబ్సిడీ లు ఇవ్వలేని రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి అన్నారు. గత ఎలక్షన్స్ ముందు ఎలక్షన్స్ లో గెలవడం కోసం ఇష్టానుసారం హామీలు ఇచ్చి ఒక్క ఛాన్స్ అని ప్రజలను మోసం చేసాడని సవితమ్మ చెప్పారు. ఎలక్షన్స్ ముందు ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని ఎలక్షన్స్ లో గెలవగానే రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన జగన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని సవితమ్మ డిమాండ్ చేశారు. అదే విధంగా జాబ్ క్యాలెండర్ మెగా డిఎస్సీ, ఉద్యోగులకు సీపీకి రద్దు, మద్యపాన నిషేధం, అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు



రాయలసీమ అభివృద్ధి ఇలా ఏ హామీని నెరవేర్చకుండా ప్రజలను నిండా మోసం చేసిన ప్రజాద్రోహి ఈ జగన్ రెడ్డి, ప్రజలు కష్టాలు పోవాలన్న రాష్ట్రంలో మార్పులు తీసుకురావాలనా మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని కావున వచ్చే ఎన్నికల్లో జగన్ను ఇంటికి పంపాలని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో 100% ఉత్తీర్ణత సాధించాలి..



**- ప్రిన్సిపాల్ సర్వేశ్వరి**

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులు సరస్వతీ పూజను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరస్వతి దేవిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ మాట్లాడుతూ పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నట్లు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రొద్దం తహాశీల్దారు బాధ్యతలు స్వీకరణ

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల తహాశీసిల్దార్గా ఎం లక్ష్మినారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో అనంత చారి కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలానికి బదిలీగా వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, జెట్టి మారుతి రెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నూతన తహాశీల్దార్ కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.



## గోరంట్ల తహాశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల తహసీల్దార్గా అక్తల్ భాష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరగ నున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ రంగనాయకులను పలమనేరుకు బదిలీ చేయగా మండల జమ్మలమడుగు తహశీల్దార్ పని చేస్తున్న అక్తల్ బాషను ఇక్కడికి బదిలీ చేయడం జరిగింది. ఈయనకు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉంది సమస్యలను పరిష్కరించాలని అయన ఆదేశించారు.



## శివస్వాములకు అన్నదానం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలంలోని సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో శివ స్వాములకు వ్యాపారవేత్త పల్లె భాస్కర అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె భాస్కర మాట్లాడుతూ తనకు తన కుటుంబానికి శ్రీశైల మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుం టున్నామన్నారు.



## శ్రీ సత్యసాయి జిల్లా ఎంఈఓ- 2 జిల్లా కార్యవర్గం ఎన్నిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గమును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తొలుత ఎంఈఓ 2 ల సమావేశం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవిచంద్ర ఆధ్వర్యంలో ఈ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. జిల్లా నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా బి. ప్రసాద్-పుట్టపర్తి ఎంఈఓ 2, గౌరవ అధ్యక్షులుగా కే. గోపాల్ గోరంట్ల ఎంఈఓ 2, కోశాధికారిగా బి. గోపాల్ నాయక్ ధర్మవరం ఎంఈఓ 2,అసోసియేట్ అధ్యక్షులుగా బి. శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శిగా సల్మాన్ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పి. జయచంద్ర, వి. సురేష్ బాబు, మహిళా ప్రతినిధులుగా వై. ప్రసన్న లక్ష్మి, కేటీ. శ్రీదేవి, సహకార దర్శిగా మోహన్ బాబు, రాష్ట్ర ప్రతినిధులుగా ఎం. సుధాకర్, బి. సుధాకర్ నాయక్, వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ప్రసన్నకుమార్, జై. రమణ ఏ జి ఎస్. నాయుడు, శేషాచలం, కార్యవర్గ సభ్యులుగా బి. శ్రీనివాసులు, నరసింహమూర్తి, వెంకటరమణ నాయక్, జయభాస్కర్, చెన్నకేశవకుమార్, ఓబుల్ రెడ్డి, కుల్లాయప్పలను ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు బి. ప్రసాద్, వై. రవిచంద్ర కుమారులు కృతజ్ఞతలను తెలిపారు.

## తహశీల్దార్‌కు వినతి



కదిరి, మేజర్ న్యూస్ : ఆశ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఆశా వర్కర్లకి కనీస వేతనాలు26 వేల రూపాయలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశా వర్కర్లుగా గుర్తించా లని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశా నియా మకాలు ప్రభుత్వమే చేపట్టాలని, రాజకీయ వేధింపులు ఆపాలి, కాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకులు వేదవతి, అనిత, జ్యోతి, రమ్య, మహాలక్ష్మి, సిఐటియు నాయకులు జగన్మో హన్, బాబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడీసీ ఎస్ఐగా వంశీక్రిష్ణ బాధ్యతల స్వీకరణ



ఓబుళదేవరచెరువు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన పోలీస్‌స్టేషన్ నందు సోమవారం మండల ఎస్ఐగా వంశీక్రిష్ణ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలో భాగంగా ఓడీసీ ఎస్ఐ గా పనిచేస్తున్న మల్లికార్జునరెడ్డి స్థానంలో నూతన ఎస్ఐగా వంశీక్రిష్ణ బాధ్యతలు చేపట్టడం జరిగింది. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడం జరుగుతోం దన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు పోలీసులు అభినందనలు తెలియజేశారు.

## అక్కదేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు



నల్లమాడ, మేజర్‌న్యూస్ :మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో సోమావతి నది ఒడ్డున వెలిసిన శ్రీ అక్కదేవతల ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అ అక్కదేవత దర్శనానికి పెద్ద ఎత్తున భక్తుల హాజరయ్యారు. దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ పూజారి వెంకటేష్ తెలిపారు.

## వేసవిలో తాగునీటి సమస్య తీర్చేందుకే గ్రామైక్య జల సంఘాలు కీలకం

### – ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనిల్ కుమార్



అమడగూరు, మేజర్ న్యూస్: వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి సమస్య తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామైక్య జల సంఘాలను ఏర్పాటు చేసిందని, తాగునీటి సమస్య తీర్చడంలో గ్రామైక్య జనసంఘాలే కీలక మని ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రం లోని ఐకెపి కార్యాల యంలో ఆర్ డబ్ల్యూ ఎస్ జే ఈ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామైక్య జల సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ జే ఈ అనిల్ కుమార్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభు త్వం వేసవికాలం సమీ పిస్తుండటంతో గ్రామా ల్లో తాగునీటి సమస్య తల ఎత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఆయా గ్రా మ సంఘాల్లో ఖాతా లలో నగదును జమ చేస్తుందన్నారు. ప్రతి గ్రామానికి పంచాయతి కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ సంఘాల సభ్యులు 11 మందితో జల సంఘా ల కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పీఎం గోపాల్, గ్రామైక్య సంఘాల సభ్యులు, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండల పరిధిలోని పార్టీకి చెందిన పలుకుటుంబాల్లో పలువురు వ్యాధి సోకి చికత్స అనంతరం ఇంటి పట్టున వుంటున్న, అనార్యోగ్యం బారిన పడిన, బాదిత కుటుంబాల నివాసాలను మాజీ ఎమ్మెల్యే ఈరన్న సోమవారం సందర్శించి పరామర్శించారు. ఈ నేపథ్యంలోనే మండల పరిధిలోని బుళసముద్రం గ్రామపంచాయతీతెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ముద్ర రంగప్ప అనారోగ్యం తో మృత్యువడి చేరారు. విషయంతెలుసుకున్ననేతసోమవారం బాదిత ఇంటికి వెళ్లి భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంమణురు గ్రామ పంచాయతీ పార్టీ సీనియర్ నాయకులు సుంకరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యం కారణంగా ఇంటిపట్టునే వుంటున్న శంకర్ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు.అదేవిధంగా ఉప్పిడిపల్లి గ్రామానికిచెందిన హనుమంతరాయప్ప భార్య ఆరోగ్యం బాగాలేక ఇంటి లో విశ్రాంతి తీసుకొంటున్న విషయం తెలుసుకొని వెళ్ళి పరామర్శించారు. ఈయన వెంట మాజీ ఎంపీపీలు అశ్వత్త మప్ప, అరుణ ఆదినారాయణ, మాజీ కన్వీనర్ రామాంజి నేయులు, నేతలుతిమ్మప్ప, కృష్టప్ప, కరియన్న, చీపులేటినాగరాజు, నరసయ్య, నరసేగౌడు, నాగరాజు, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపరిహారం అందించి ఆదుకోండి

### – రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస మూర్తి



మడకశిర మేజర్ న్యూస్ : ఆరుగాలం శ్రమించి ప్రకృతి వైపరిత్యాల దోబుచులాటలో నష్టాలను నెత్తి నెత్తుకున్న 2023 ఖరీఫ్ అన్నదాతలకు సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేలోపు పంటనష్ట పరిహారాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ గతేడ శ్రీ సత్య సాయి జిల్లాలో వ్యవసాయ రంగం కనీవినీ ఎరుగని రీతిలో సంక్షోభాన్ని చవిచూసిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఋతుపవ నాలు విఫలం కావడంతో 40 శాతం లోటు వర్షపాతం నమోదవు అయ్యి జిల్లావ్యా ప్తంగా 65% భూమి బీడుగా మారిందన్నారు. కాగా వర్షా దారిత జిల్లాలోప్రధాన పంట వేరుశనగ తో పాటు రాగి, మొక్కజొన్న ,కంది, పత్తి ,ఆముదం, పొద్దు తిరుగుడు తదితర పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఎకరాకు 25 వేల వంతున రైతులు నష్టపోయా రన్నారు. పంట నష్టపోయిన ఆదుకోవా ల్సిన పాలక ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా వైకాపా ప్రభుత్వం పాలన భాద్యత చేపట్టిన తరువాత ప్రతి ఏటా ఏదో ఒక రూపంలో పంటలు సాగు చేసి నష్టపోతు న్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు గుప్పిం చారు. గత టిడిపి ప్రభుత్వం హయంలో ఒక్క 2016 సంవత్సరంలోనే ఖరీఫ్ లోసాగుచేసి నష్టపో యిన ఉమ్మడి జిల్లాలో రైతులకు రూ.1471 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ మరియు పంటల బీమా మంజూరు చేసి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేసారు. ప్రస్తుత జగన్ రెడ్డి సర్కారు నష్టపోయి న రైతులకు సీజన్ ముగిసే లోపుపరిహారం అందిస్తామని ప్రగాల్బాలు పలికినప్రభుత్వం 2024 సంక్రాంతి పండుగ ముగిసిన రైతుల ఖాతాలో పరిహారం జమ చేయలేదని ఆరోపించారు. సంక్రాంతి పండుగ లోపు పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం పేర్కొన్న విధంగా పరిహారం అందించకుండా కాలయాపన చేస్తోందని ధ్వజం ఎత్తారు. ఆ ఇచ్చే పరిహారం ఎన్నికల కోడ్ వచ్చేలాగా మొత్తం ప్రక్రియ ముగించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## నల్లమాడ తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరణ



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఎన్నికల విధుల లో భాగంగా ప్రభుత్వ అధి కారులను బదిలీ చేయ డం జరిగింది.అందులో భాగంగానే అన్నమ య్య జిల్లా నుంచి నల్లమాడ మండలానికి తాసిల్దార్ జి. నాగ భూషణం బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యా లయానికి వచ్చే ప్రజల సమస్యలు తెలు సుకొని వాటి పరిష్కా రానికి నిరంతరం కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రభు త్వం నిర్వహించే ఈ కార్యక్రమాలను ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు మండలంలో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల వీఆర్వోలు తాసిల్దార్ కార్యాల సిబ్బందితో కలిసి సమస్యల పరిష్కా రానికి కృషి చేసినట్లు తెలిపారు. నూతన ఎంపీడీవో గా మహమ్మద్ దౌల ఎంపీడీవో కార్యాలయంలో భాగ్యశ్రీకరించారు. ఈయన కర్నూలు జిల్లా నుండి బదిలీపై మండల ఎంపీడీవో గా వచ్చి బాధ్యతలు స్వీక రించారు.

## రొళ్ల మండలం తహశీల్దార్‌గా బద్రుజమా..



రొళ్ల, మెజార్ న్యూస్ : రొళ్ల మండలం తహసీల్దార్ గా భద్రుజ మ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా ను. రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాను. అనంతరం రెవెన్యూ సిబ్బంది తో సమావేశం అయ్యారు. రెవిన్యూ పరంగా అందరు సమన్వయం తో సహకరించలని విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ సిబ్బంది పూలమాల శాలువా కప్పి సత్కరించారు.సమావేశం లో డీ టీ భాగ్యమ్మ, ఆర్ ఐ మంజునాథ్. వీర్వో లు వైకుంతప్ప, వేణు, సురేష్ బాబు, నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్.రంగనాథ్, ధనలక్ష్మి, ప్రకాష్, సర్వేయర్లు, వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : సమస్య లు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ సోమ వారం సిఐటియు ఆధ్వ ర్యంలో భవన నిర్మాణ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిం చారు. ప్రతి కుటుం బానికి ఇంటి స్థలము, ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు రెవెన్యూ అధికారులకు సమ స్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత వారం రోజులుగా నిరసన చేపడుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించలేదని ఆవేద న వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు శ్రీరాము లు, రమణ, భవన నిర్మాణ కార్మికులు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..



అమడగూరు, మేజర్ న్యూస్ : ప్రతి ఇంటికి స్వచ్ఛ మైన త్రాగు నీరు అందించడమే ముఖ్య మం త్రి జగన్మోహన్ రెడ్డి, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి లక్ష్యమని కొట్టు వారి పల్లి సర్పంచ్ ఆదినారా యణ పేర్కొన్నారు. మండలంలోని కొట్టు వారి పల్లి పంచాయతీ పరిధిలోని బాలప్పగారి పల్లి గ్రామంలో పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిం చేందుకు కుళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో త్రాగునీటి సౌకర్యం లేక గ్రామ స్తులు తీవ్ర ఇబ్బం దులు పడే వారిని వారి సమస్యలను గుర్తించి ప్రతి ఇంటికి స్వచ్ఛ మైన త్రాగునీటి సౌక ర్యం ఏర్పాటు చేస్తు న్నట్లు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడు తూ మా గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేయడంపై పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చౌడేశ్వరిదేవి ఆలయంలో నీటి వసతి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి శాసనసభ సభ్యులు శ్రీధర్ రెడ్డి సౌజన్యంతో బుక్కపట్నం మండల కేంద్రంలోని చెరువు క్రింద గల గ్రామదేవత చౌడేశ్వరి దేవి ఆలయంలో సోమవారం వైఎస్ఆర్సిపి నాయకులు బోరు వేపించి నీటి సమస్యను తీర్చారు ఈ సందర్భంగా జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం వివాహాది శు భకార్యాలు జరిగే చౌడేశ్వరి దేవి ఆలయంలో నీటి సమస్య ఉండేదని బుక్కపట్నం గ్రామ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దృష్టికి ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు నీటి సమస్యను తేవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణం బోరు వేపించేలా చూడాలని ఆదేశించగా ఎంపీపీ నిధుల కింద బోరు వేపించటం జరిగిందని త్వరలో బుక్కపట్నం చెరువులో గల వరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయానికి కూడా బోరు ద్వారా నీటి సమస్యను తీరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నాకరం పతంజలి పార్వతి సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు ఎంపీటీసీ నీలూరి పద్మావతి, ఈశ్వర్ హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు చిత్రా నారాయణస్వామి, సచివాలయ కన్వీనర్ మిద్ది నాగేష్, బీసీ నాయకులు అగ్రహారం బాబు పూలకుంట్ల ,నాగభూషణ, కె నాగభూషణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం : కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం అని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ నెల 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమముకు సంబంధించి కలెక్టర్ కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్వి కృష్ణారెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వైద్య సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. పిల్లల కడుపులోని (కొంకి పురుగు,నులిపురుగు, బద్దె పురుగు , గుండ్రని పురుగులను ) నివారిం చడం ద్వారా పిల్ల యొక్క ఆరోగ్యవృద్ధి పెంపొందించి తద్వారా పిల్లలు ఉన్నత పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ నెల 9 న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలోని సంబంధిత శాఖలదికారులు సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ, ప్రవేటు కళాశాల లలోని 3,74,171 మంది పిల్లలకు , సిబ్బంది అందరూ ఈ మాత్రను మింగాల న్నారు. 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు అర్ధ మాత్ర (1/2 మాత్ర)ను 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజీ ఒక్క మాత్రను మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోల్ మాత్రను నమలి మింగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ సంబందిత శాఖలదికారుల సహకారంతో జాతీయ నులిపురుగుల దినోత్సవం జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 9 న మాత్రలు వేసుకొని వారికి ఈ నెల 16 న వేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత నే ఆల్బెండజోల్ మాత్రను నమలి మింగించాలన్నారు. జిల్లా కలెక్టర్ జాతీయ నులిపురుగుల దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు.

# పోగొట్టుకున్న వెంటనే ఫిర్యాదు చేస్తే సత్వరమే బాధితులకు న్యాయం : ఎస్పీ

**పుట్టపర్తి.మేజర్ న్యూస్:** సెల్ ఫోన్ దుకాణం దారులు, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచిత వ్యక్తులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో బాధితులు పోగొట్టుకున్న దాదాపు 110 సెల్ ఫోన్ లను ఎస్పీ మాధవరెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 70 లక్షల రూపాయలు విలువగల 348 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని,ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు, అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలినీ,మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ద్వారా నమోదు చేసుకోవాలని, CEIR లో ఎలా నమోదు చేసుకోవచ్చో పోలీస్ వెబ్సైట్లో లో సూచనలు కూడా చేశాం ఫోన్ పోయిన వెంటనే సిమ్, IMEI నంబర్లను బ్లాక్ చేస్తారని, దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుందన్నారు. టెక్నికల్ విభాగం ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు , సిబ్బంది శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, రవి, గంగాధర్, షాకీర్, నాగార్జున, రెహమాన్ లును ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు , సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్ కు లేదా జిల్లా ఎస్పీ మొబైల్ ఫోన్ 6305800426 కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు, అదనపు ఎస్పీ విష్ణు, ఎస్బి ఇంచార్జ్ సిఐ. బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

# ఎన్నికల వేళ వైసీపీకి గట్టి షాక్..

- అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాల్లో గట్టి దెబ్బ
- పలువురు కీలక నాయకులు టీడీపీలో చేరిక
- సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత
- వైసీపీకి ఓటమి కళ్ల ముందే కనిపిస్తోందన్న పరిటాల సునీత



రాప్తాడు, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాలకు చెందిన పలువురు కీలక నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. అనంతపురం లోని తన క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున నాయకులు తరలివచ్చి పార్టీలో చేరారు. వారందరికీ సునీత కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయతీ, మల్లయ్య కాలనీకి చెందిన 25కుటుంబాల వైసీపీ కార్యకర్తలు ఉన్నారు. మాజీ వాలంటీర్ తిరుమలేష్, హెచ్. నాగేంద్ర, జి. గంగన్న, అభిజిత్, నాగన్న, నాగరాజు, రంగస్వామి, రామాంజనేయులు, కిరణ్, కుళ్లాయప్ప, సాయి, ఉపేంద్ర, మణి, లాలు జాన్ బాషా, మురళి, రంగయ్య, సలీం భాష, పవన్, నరసింహులు, పార్వతమ్మ, నల్లబోతుల పార్వతి, కృష్ణమ్మ, శేఖర్, నిధి పార్టీలో చేరారు. అలాగే కనగానపల్లి మండలం వేపకుంటకు చెందిన మజ్జిగ వెంకట రాముడు, కురుబ ఎర్రిస్వామి, కురుబ శ్రీనివాసులు, తలారి మనోహర్, బొగ్గు నాగభూషణ, ఎనుముల ప్రతాప్, తలారి శివలింగ... కొండపల్లి గ్రామానికి చెందిన బండి జయరాములు, బండి రాము, బండి జయలక్ష్మి, బండి శ్రీరాములు, బండి రాములమ్మ, బండి నాగేంద్ర, బండి ఎర్రిస్వామి, పీ.కే.నారాయణస్వామి, రామకృష్ణ తదితరులు పార్టీలో చేరారు. వైసీపీ నాయకుల వ్యవహార తీరుతో విసిగిపోయి తాము తెలుగు దేశం పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. టీడీపీతోనే రాప్తాడు అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీకి కళ్ల ముందే ఓటమి కనిపిస్తోందన్నారు. అందుకే చాలా మంది నాయకులు పార్టీ మారుతున్నారన్నారు. ముఖ్యంగా రాప్తాడులో ఎమ్మెల్యే సోదరుల అరాచకాలతో ఇబ్బందులు పడ్డ సొంతపార్టీ నాయకులంతా త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతారన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116



# గడప గడపకు... గ్రామాల్లో ప్రభుత్వ సేవలు

- రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి
- పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**
గతంలో ఎన్నడూ లేని విధంగా దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి ఇంటి దగ్గకు ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అని జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్ నూతన భవనాలను ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభిం చారు. ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా సంక్షేమ పథకాలను కులమత పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం బోయ గిరిజమ్మమాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ పాలన జరుగుతూ ఉంటే ప్రతిపక్షాలు జగనన్న పరిపాలనపై దుష్ప్రచారాలు చేస్తున్నారు అని వాటిని తిప్పి కొడుతూ జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి మరింత తీసుకుని వెళ్లి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

## నూతన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామం దగ్గర ఉన్న రూ. 2.6 కోట్లతో నిర్మించిన నూతన విద్యుత్ ఉపకేంద్రాన్ని సాంబశివారెడ్డి, గిరిజమ్మ ప్రారంభించారు. ఈ ఉపకేంద్రం వల్ల చెన్నంపల్లి, వెంకటాపురం, కొర్రపాడు, నీలారెడ్డిపల్లి గ్రామాల రైతులకు వ్యవసాయ ఫీడర్లపై ఓవర్ లోడ్ తగ్గి, లో వోల్టేజ్ సమస్య తీరనున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామాల్లోని రైతులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏ ఈ ప్రతాప్, వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ ఆలూరి రమణారెడ్డి, జడ్పిటిసి నీలం భాస్కర్, ఏవో శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచులు శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకట శివారెడ్డి, చికెన్ నారాయణస్వామి, మాజీ ఎంపిటిసి రాము,ముత్యాల రంగ,సాకే లక్ష్మీనారాయణ, బైపు రెడ్డి ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అరాచక వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేద్దాం

-తెదేపా గెలుపుతో భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు
-తెదేపా నాయకులు



**ధర్మవరం మేజర్ న్యూస్.** అరాచక వైసిపి ప్రభుత్వాన్ని అంత మొందించి,రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని తెదేపా నాయకులు పట్టణ ప్రజలను కోరారు. ధర్మవరం పట్టణంలో భవిష్యత్తుకుదిగ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను మహాశక్తిలో గల మహిళా పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ధర్మవరం పట్టణంలో మూడవరోజు సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు అందులో భాగంగా ధర్మవరం పట్టణంలో గల 40వవార్డ్ తారకరామాపురం,గుట్ట కిందపల్లి కాలనీలలో తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ పథకాల కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి అరాచకాలను ఎండగట్టారు, ఈ సందర్భంగా పట్టణ తెదేప నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే భావితరాల పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు ఎక్కడ కనబడడం లేదని చంద్రబాబు నాయుడు గెలుపు ద్వారా రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్ గెలుపు ద్వారా పట్టణాన్ని సుందరీ కరణ చేసుకుందామని ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తెదేపా నాయకులు తెలియజేశారు అదేవిధంగా ధర్మవరం పట్టణంలో గల ఏ కాలనీలో పర్యటించిన ఏ వీధి చూసిన ఎక్కడికి వెళ్లినా పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు,నీటి సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ఎక్కడికి వెళ్లినా ప్రజలు పట్టణ సమస్యలను ఏ కరువు పెడుతున్నారని కానీ వైసిపి నాయకులు మాత్రం ధర్మవరం పట్టణానికి ఏదో వరగబెట్టామని ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నారని ధర్మవరం పట్టణం గత ఐదేళ్ల క్రితం కంటే అద్వానంగా తయారైందని ప్రజలు అన్నింటిని గుర్తిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలందరూ ఏకమవుతున్నారని ఈ సందర్భంగా తెదేపా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, 40వార్డు ఇంచార్జ్ అశోక్, బడిగింజల రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన ఆర్డీవో, తహాశీల్దారు





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నూతన ఆర్డీవోగా ఎం. వెంకట శివారెడ్డి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న రమేష్ రెడ్డి సీసీఎల్ఏ విజయవాడలో రిపోర్టు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ద్వారా ఉత్తర్వులతో వెళ్లడం జరిగింది. వీరి స్థానంలో గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా అధికారి ఎం. వెంకట శివారెడ్డి ధర్మవరం ఆర్డీవో గా బదిలీ అయ్యారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ధర్మవరం డివిజన్లోని ఏడు మండలాలకు నూతన తహసిల్దార్లు పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగిందని,ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు తనవంతుగా అధికారులు సిబ్బంది ద్వారా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా డివిజన్లో ఏడు మండలాల ప్రజలందరికీ ఓటు హక్కును కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది వెంకట శివారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**నూతన ఎమ్మార్వోగా ఎన్ఏ రమేష్ బాధ్యతల స్వీకరణ :** ధర్మవరం తహాశీల్దారుగా కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో తహాశీల్దారుగా నిర్వర్తిస్తు రమేష్ ధర్మవరం తహాశీల్దారుగా బదిలీ చేశారు. గతంలో ఉన్న యుగేశ్వరిదేవి స్థానంలో రమేష్ రావడం జరిగింది. అంతవరకు ఇంచార్జ్ తహాశీల్దారుగా ఈశ్వరయ్య కొనసాగారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మర్యాద పూర్వకంగా ఆర్డిఓ వెంకట శివారెడ్డిని కలవడం జరిగిందని, అందరి సహాయ సహకారాలతో పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు లేని వారు, చేర్పులు, మార్పులు, బదిలీ కావలసిన వారు ఫారం 6, 7, 8 దరఖాస్తులలో భర్తీ చేయాలని, తదుపరి బిఎల్ఓ, సూపర్వైజర్ల ద్వారా విచారణ చేపట్టి ఓటు హక్కు వచ్చే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. తదుపరి తాసిల్దార్ కార్యాలయంలోని అధికారులకు సిబ్బందికి సమావేశాన్ని నిర్వహించి, ప్రజా సమస్యలను పరిష్కరించుటలో అందరూ చిత్తశుద్ధితో తమ విధులను కొనసాగించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరేంతవరకు నిరంతరం తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బంది రమేష్ కు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కంటి చూపు సమస్య ఉన్న వారికి

# కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం

- రోటరీ క్లబ్ కమిటీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరికీ కంటి సమస్యలు ఉన్న వారందరికీ కంటి వెలుగులు ప్రసాదించడమే మా రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని కార్యదర్శి నాగభూషణ, మాజీ అధ్యక్షులు శివయ్య, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి లో ఈనెల 11 వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరము యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంకు దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళ రంగప్ప జ్ఞాపకార్థం వీరి కోడలు కుమారుడు మాధవి, మామిళ్ళ తులసి ప్రసాద్ వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించిన తర్వాత కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిని మా క్లబ్బు ఆధ్వర్యంలో బెంగళూరుకు తీసుకొని వెళ్లి, శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తూ ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చి వారు ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డులలో రెండు జిరాక్సు మూడు ఫోటోలు, ఫోన్ నెంబరు చిరునామాతో రావాలని తెలిపారు. శిబిరానికి వచ్చి వారు ఈ హెచ్ ఎస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు గాని మిగిలిన ఏ కార్డు కూడా తీసుకొని వలసిన రావలసిన అవసరం లేదని తెలిపారు. అదేవిధంగా నేత్రదానం చేసి, అందత్వాన్ని నివారించాలని, రెండు జీవితాలలో వెలుగు నింపాలని, రక్తదానం చేసి ప్రాణదాతలు కూడా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిగాళ్ళ వెంకటేశులు, మనోహర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో

# అవకతవకలకపై విచారణ జరపండి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటర్ జాబితాలో గల అవకతవకలపై విచారణ జరిపి అందరికీ ఓటు హక్కు వచ్చే విధంగా న్యాయం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు డిస్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి దుస్సా కృష్ణ, రాప్తాటి రాము, బత్తలపల్లి మండల కన్వీనర్ వీర నారప్ప తెలిపారు. అనంతరం వారు నూతన ఆర్డీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట శివరామిరెడ్డికి పుష్పగుచ్చము ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రకటించిన ఓటరు జాబితా పై ఎన్నో అవకతవకలు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపి త్వరితగతిన అందరికీ న్యాయం చేయాలని వారు కోరారు. దొంగ ఓట్లు, డబల్ ఓట్లు ఉన్నవాటిపై యుద్ధ ప్రాతిపతకాన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నబీ రసూల్, వరాల రహీం, బోడగలగిరి, గంధమనేని నారాయణస్వామి, బొల్లినేని సూర్యనారాయణ, బెస్త శివ, చింత జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్, డిఎస్పీలకు మీడియా మిత్రుల వినతి





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌కు డిఎస్పీ బాజీ జెన్ సైదా లకు సోమవారం పెనుగొండ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు వినితీ పత్రం అందించారు. వివరాల్లోకెళ్తే శనివారం నాడు సోమందేపల్లి మండలం చాలుకూరు గ్రామంలో మంత్రి ఉషశ్రీ చరణ్ పర్యటన సందర్భంగా వైసిపి నాయకులు లక్ష్మీ నరసప్ప వర్గీయులు అదే గ్రామానికి చెందిన అశ్వత్తమ్మ ఇంటికి వెళ్ళకూడదని లక్ష్మీ నరసప్ప వర్గీయులు మంత్రి కాన్వాయను అడ్డుకొని ఆ సన్నివేశాన్ని చిత్రీకరించిన మీడియా ప్రతినిధుల దగ్గర సెల్ఫోన్ లాక్కొని వీడియోలను డిలీట్ చేసి దురుసుగా ప్రవర్తించిన ఉషశ్రీ గన్మెన్ మీడియాకు పబ్లిక్ ప్రదేశాల్లో సమస్యలపై చిత్రీకరించే హక్కు ఉంటుంది ప్రజాస్వామ్యంలో ఏ పత్రిక ఛానల్ అయినా ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొని స్వేచ్ఛ వారికి ఉంటుందని మీడియా సంఘాలు అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అపూర్వభారత్ ను, డిఎస్పీ బాజీ జన్ సైదాలను పెనగొండ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మీడియా సంఘాలు విన్నవించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పై అవగాహన సదస్సు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తూట్రాలపల్లి స్కూల్లో సోమవారం విద్యార్థులకు కుష్టి వ్యాధి పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేకపోవడం, మచ్చలు రావడం, కనుబొమ్మలు రాలిపోవడం, చూపు మందగించడం వంటి లక్షణాలు ఉంటే కుష్టి వ్యాధి ఉన్నట్లు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు ఇంటి వద్దకే వస్తున్నాయి...

# డ్రైనేజీ అద్వాన స్థితిలో ఉంది

-హర్షవర్ధన్ దృష్టికి కాలనీవాసుల సమస్యలు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని సోమవారం తాడపత్రి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాఘవేంద్ర కాలనీ ఆంజనేయస్వామి కాలనీ ప్రచార నిర్వహించడంతో ఆ కాలనీలోని ప్రజలు దేవుడి దయ వల్ల మా ఇంటి వద్దకే పెన్షన్లు వస్తున్నాయని గతంలో పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ తీసుకోవడానికి పడిగాపులు కాస్తుండేవారని, ఏ దేవుడు పుణ్యాన మాకు ఇప్పుడు ఇంటికి వచ్చి మరి పింఛన్ అందజేస్తున్నారని హర్షవర్ధన్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆ దేవుడు ఎవరో కాదు రాజశేఖర్ రెడ్డి కొడుకు జగన్మోహన్ రెడ్డి అమ్మ ఆయన గుర్తుపెట్టుకుని ఆయనకు ఓటు వేయండి, మీరు బతికున్నంత కాలం మీకు ఇంటి వద్దకే పెన్షన్ వస్తాది మరో కాలనీలో డ్రైనేజ్ అద్వాన స్థితిలో ఉందని, పంచాయతీ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని, వారికి ఏదైనా చెబితే మాపై చిందులు వేస్తున్నారని వారు దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో బాగా లేకపోతే అధికారులు అందుబాటులో లేకపోతే అక్కడ పనిచేస్తున్న సిబ్బందికే కదా మా బాధలు చెప్పుకోవాల్సింది అంటూ ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి మీ సమస్యలు ఏమున్నా మేము తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బాల రమే, ఏలూరు వెంకట్రామయ్య, బాబు డిప్పుల శంకర్, రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విజయం ఖాయం...

# కార్యకర్తలు కృషి చేయండి - గోపాల్‌రెడ్డి

**-టిడిపిలోకి 20కుటుంబాలు చేరిక**



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని పెద్ద పేట కత్తిమానుపల్లి గ్రామాల్లో సోమవారం టిడిపి సీనియర్ నాయకుడు జేసి ప్రభాకర్ రెడ్డి బస్సు యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగానే పెద్దపేట కత్తిమాన్ పల్లి గ్రామంలో 20 కుటుంబాలు సి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపికి చేరారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమే అని ఇందుకు కార్యకర్తలు కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ రంగయ్య దర్యాల ఆదినారాయణ నారాయణస్వామి ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అలవకుండా చందు, రాష్ట్ర వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు బొట్టు శేఖర్, జిల్లా అధ్యక్షుడు మధురాజు తదితరులు పాల్గొన్నారు.

# మనందరికీ నిజమైన హీరోలు తల్లిదండ్రులే

**-వక్తిత్వ వికాస నిపుణులు లక్ష్మీపురం వేణుగోపాల్ పిలుపు**

**-ఘనంగా టాలెంట్ టెస్ట్ బహుమతుల పంపిణీ**






**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థికి తన తల్లిదండ్రులే నిజమైన హీరోలని వారి తర్వాత గురువే తమహీరో అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లక్ష్మీపురం వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎస్కే చారిటబుల్ ట్రస్ట్, వదాన్య జనసొసైటీ ఆధ్వర్యంలో గత నెల 28వ తేదీ మండల వ్యాప్తంగా తొమ్మిది, పది తరగతులు చదువుతున్న 750మంది విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ బహుమతుల పంపిణీ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టప్ప అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లక్ష్మీపురం వేణుగోపాల్, ఇన్ఫినిటీ స్వచ్ఛందసేవా సంస్థ వ్యవస్థాపకులు బద్వేనాయక్, దుర్గం రక్తదాతల సంస్థనేత కంబాల తిమ్మారెడ్డి, కుందుర్పి మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, తిప్పేస్వామి, ఎస్టియు, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృష్ణమూర్తి, బొమ్మయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లక్ష్మీపురం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఆత్మవిశ్వాసం నమ్మకంతో నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణతో తల్లిదండ్రుల ఆశీస్సులతో విజయం దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు ఆశలతో కాకుండా ఆశయాల కోసం తమ భవిష్యత్తు నిర్మాణం కోసం చదువుకోవాలని సూచించారు. నేటి కంప్యూటర్ సమాజంలో మంచి పరిజ్ఞానాన్ని పొందాల్సిన విద్యార్థులు అనేక మంది విద్యార్థులు సెల్ ఫోన్ లో సినిమా, సిరియల్ చూస్తూ కాలక్షేపం చేయొద్దు అన్నారు. ప్రతివిద్యార్థి ఎదుటివారిని గౌరవిస్తూ సమాజసేవను అలవరచుకోవాలన్నారు. అనేకమంది సమాజసేవా ప్రతినిధులు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కుందుర్పి మండలంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువతి, యువకులకు స్వయం ఉపాధితో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిలో ప్రతిభను వెలితికి తీసే అనేక కార్యక్రమాలను ప్రజా గాయకుడు, ప్రకృతి ప్రేమికుడు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు చేపట్టడం చాలా ఆనందకరమన్నారు. పలువురు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో తాము కూడా పాలు పంచుకుంటామన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన 15మంది విద్యార్థులకు మెమోటో, మేడల్ డిఈఓ సంతకంతో కొన్న ప్రశంసాపత్రాన్ని, నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖకవి రచయిత ఆదిఆంధ్ర తిప్పేస్వామి, జ్యోతిబాపులే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఋషి డిగ్రీకళాశా ప్రిన్సిపల్ అరుణ, వధాన్యజన సొసైటీ ప్రతినిధి రాము, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి. రాజు, ఉమాదేవి, సరస్వతి, ట్రస్ట్ కోఆర్డినేటర్లు దిలీప్ కుమార్, రఘువీర, శ్రీకాంత్, బొమ్మలింగ, లక్ష్మణమూర్తి, కుందుర్పి మండలంలోని వివిధ గ్రామాల్లోని విలువలబడి ఉపాధ్యాయులు, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది కుందుర్పి కేజీబీవీ విద్యార్థినిలు పాల్గొన్నారు. పలు గ్రామాలకు చెందిన విలువలుబడి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# బాల్యవివాహాలు అరికడదాం - ఆడబిడ్డలను కాపాడుదాం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనుములదొడ్డి ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి, మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత అనే కార్యక్రమం సోమవారం ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథకం అధికారిని వనజ అక్కమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు అమ్మాయిలు తక్కువ అబ్బాయిలు ఎక్కువ అనే భావన పక్కనపెట్టి ఇద్దరు సమానగాబావించి సరైన సహకారం అందించి ప్రోత్సహిస్తే ప్రతిరంగంలో అమ్మాయిలు రాణిస్తారని, చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడపిల్లలకు18 సంవత్సరాలు మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహనిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు. ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింపబడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపారు. ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు. అందులో బాగాగంగా ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినరసప్ప, ఐ.సి.డి.ఎస్ సూపర్వైసర్ జ్యోతిలక్ష్మి, ఆర్ డి టి కౌన్సెలర్ నారాయణమ్మ, ఆర్‌డిటి సిఓ నరసింహప్ప, మహిళా పోలీస్ సుజాత, వైద్య సిబ్బంది అలివేలమ్మ, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న ఎంపిడిఓకు..నూతన ఎంపిడిఓలకు సన్మానం



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల ఎంపిడిఓ కార్యాలయంలో సుధీర్ఘ కాలంగ మండలంలో ప్రజలకు విధులు నిర్వహించిన మన అందరి సుపరిచితులు బదిలీపై వెళుతున్న మండల ఎంపిడిఒ భాస్కర్ బాబుకి శాలువ కప్పి పూల మాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ భాస్కర్ బాబు ఎక్కడ ఉన్న మన అందరి గుండెల్లో స్థిర స్థాయిగ నిలిచిపోయారు అని ఆయన కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యలను ఒపిగా విని పరిష్కారం దిశగా మార్గాలు చూపించే వారు అని కొనియాడారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయు ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నాము అని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రము నందు సోమవారం మండలానికి నూతనంగా ఎంపిడిఓ గా భాధ్యతలు చేపట్టిన రఘునాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మండల వైసిపి కుటుంబ సభ్యులు రఘునాథ్‌ను ప్రతీ ఒక్కరు ఆత్మీయంగా పరిచయం చేసుకొని మండలంలో విధులు సక్రమంగా నిర్వహిస్తూ మెరుగైన పరిపాలనా అందిస్తారు అని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతకు ముందు శాలువ కప్పి పూల మాలతో మండల వైసిపి కుటుంబ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు శ్రీ రాళ్ల తిమ్మరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మురిడి ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ ధర్మ కర్త పద్మనాభ రెడ్డి, వైస్ ఎంపిపి బళ్లారి లింగప్ప, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, రుద్రేష్, వన్నురస్వామి, కల్యం నాగరాజు, పరమేష్, కాదలురు హానుమంత రెడ్డి, శివరామ రెడ్డి, మల్లికేతి మల్లికార్జున, గంగన్న, భొమ్మన్న, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, శివలింగ, సుజి మహేష్, ఎర్రిస్వామి, గోవింద, తిప్పేస్వామి, వైసిపి నాయకులు మైనార్టీ నాయకులు రహంతుల్ల, గొల్ల సురేష్, నల్ల బండ్ల వంద్రప్ప, ఈశ్వర రెడ్డి, సింగాడి మంజు, నాగయ్య, వెంకటేశ్ రెడ్డి, హెచ్‌కె హను మంతరెడ్డి, రామన్న, భీమరెడ్డి, ఖాసింపుర, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి

# వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అనంతపురం బళ్లారి జాతీయ రహదారి పక్కన శ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవాంగ కళ్యాణ మండపంలో సోమవారం దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషన్ సోసైటీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అధ్యక్షులు చంగల మహేష్, గౌరవ సలహాదారులు మిడతల చంద్రమౌళి, వెంకటస్వామితో కలిసి ఆయన ప్రారంభించారు. వైద్య శిబిరానికి సుమారు వందమందికి పైగా రోగులు హాజరయ్యారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఫాతిమా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సూచించారు. వీరిలో 21 మందికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన బాధితులను కర్నూలులోని సుశీల నేత్రాలయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులు, వారి సహాయకులకు దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పించారు. ప్రస్తుతం వైద్య సేవలు పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక భారంగా ఉన్న తరుణంలో దేవాంగ సంక్షేమ సంఘం తరపున ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలందించడం అభినందనీయమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సూపర్వైజర్ నాగార్జున, సేవా సంఘం ఉపాధ్యక్షులు మిడతల విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శి చంగల అమరేష్, గౌరవ సలహాదారు నాగభూషణం, మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# తాడిపత్రిలో హత్య కుట్ర భగ్నం.. ఒకరి అరెస్టు

**– వేట కొడవలి స్వాధీనం – భార్యతో చనువుగా ఉంటూనే ఆమె భర్తను కడతేర్చాలని యత్నించి పోలీసులకు చిక్కిన వైనం**

**– వివరాలు వెల్లడించిన తాడిపత్రి డీఎస్పీ గంగయ్య**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గోసాల భాస్కర్, వయస్సు 28 సం., నక్కనదొడ్డి గ్రామం, గుంతకల్లు మండలం. ప్రస్తుతం అరెస్టయిన ఇతనికి ఉరవకొండకు చెందిన వివాహిత సౌభాగ్యతో మూడేళ్ల కిందట ఫేస్ బుక్ లో పరిచయం ఏర్పడింది. అప్పటి నుండీ ఇద్దరూ చనువుగా ఉండేవారు. ఈక్రమంలో తన భర్త, ముగ్గురు పిల్లలు సహా సౌభాగ్య పరిచయమైన 15 రోజులకే తాడిపత్రిలో కాపురం పెట్టింది. అప్పటి నుండీ సౌభాగ్య, గోసాల భాస్కర్ ల మధ్య మరింత సాన్నిహిత్యం ఏర్పడింది. ఈవిషయంలో ఆమె భర్త నాగరాజు తరుచూ గొడవపడేవాడు. అంతేకాకుండా ఇతనితోను గొడవలకు దిగేవాడు. ఇద్దరి మధ్య అడ్డుగా ఉన్న ఆమె భర్త నాగరాజును ఎలాగైనా కడతేర్చాలని గోసాల భాస్కర్ భావించాడు. తనకు పరిచయమున్న చాలా మందితో ఈ విషయం చర్చించి నాగరాజును చంపాలని... అందుకు కిరాయి ఇస్తానని చెప్పినప్పటికీ వారందరూ కూడా ససేమిరా అన్నారు. ఎవరూ ముందుకు వచ్చేలా లేరని భావించి తానొక్కడే కొడవలితో నరికి చంపాలని నిర్ణయించుకున్నాడు. నాగరాజు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకు సాయిలక్ష్మి అపార్ట్‌మెంట్ దగ్గర ఉన్న బీడీల కోసం అంగడికి వస్తాడని తెలుసుకుని ఉదయం కొడవలితో సిద్ధంగా ఉండసాగాడు. ఈ సమాచారం అందుకున్న తాడిపత్రి యు.పి.ఎస్ సి.ఐ లక్ష్మికాంతరెడ్డి ... డీఎస్పీ సి.ఎం గంగయ్య ఆదేశాల మేరకు సిబ్బందితో వెళ్లి గోసాల భాస్కర్ ను అరెస్టు చేసి హత్య కుట్రను భగ్నం చేశారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సి.ఐ ఆధ్వర్యంలో పోలీసు బృందాన్ని అభినందించారు.

# మెగా డిఎస్సీ విడుదల చేయాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి**



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక హిందుపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ విడుదల చేయాలని విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ ప్రతిపాదనని మంత్రి మండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స సత్యనారాయణ ఇళ్లు ముట్టడి ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి చేసిందని ఈ సందర్భంగానే వందలాది మంది పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డీఎస్సీ ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటిష్ విధానాన్ని తీసుకోరావడం ఏమిటి అని ప్రశ్నించారు ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి ఆప్రేంటిస్ విధానాన్ని తీసుకోరావడం సరికాదన్నారు. 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే నాలుగు సంవత్సరాల నుంచి 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు అని ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని ఇది దగా డీఎస్సీ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, తాలూకా నాయకులు దేవరాజ్, వేణుగోపాల్,వరుణ్,పవన్,కార్తీక్, గోపి,బాలాజీ,వినీత్ పాల్గొన్నారు.

# కాలు విరిగి స్టిక్ సాయంతోనే విధులకు..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన స్టిక్స్ సహాయంతో చంద్రకాంత్ రావు అనే సీనియర్ అసిస్టెం ట్ విధులకు హాజరవుతున్నాడు. ఆయన ఫారిన్ సర్వీస్ (శ్రీ సత్య సాయి జిల్లా మోడల్ స్కూల్ విభాగం) నుండి ఇటీవల విద్యాశాఖకు రిప్యాట్రేషన్ అయ్యి నాలుగు రోజుల క్రితము అనంతపురం జిల్లా విద్యా శాఖ పరీక్షలు విభాగం సెక్షన్ క్లర్క్ గా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం పరీక్షల విభాగము అనంతపురం కమలానగర్ లో ఉన్న పాత డీఈఓ ఆఫీస్ లో మొదటి అంతస్తులో ఉంది. ఈయనకు నడవడానికి ఇబ్బందిగా ఉంది అని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ పరీక్షల విభాగానికి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. దీంతో ఆయన విధులు నిర్వర్తిం చడానికి ఒక స్టిక్ సహాయంతో వస్తున్నారు. పరీక్షల విభాగానికి వెళ్లడానికి దాదాపు 20 మెట్లు ఎక్కాలి. సాధారణ వ్యక్తులు కూడా ఆ మెట్లు ఎక్కి, దిగడానికి ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సెక్షన్ కి వెళ్లి రావడానికి ఆ క్లర్క్ కి చేతకావడం లేదని కిందనే ఉన్న డిప్యూటీ ఆఫీసులో కూర్చొని నిర్వహిస్తున్నారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో క్లర్క్ గా పని చేస్తూ పరవేక్షకులుగా పదోన్నతిపై సమగ్ర శిక్షకు బదిలీ అయిన ప్రదీప్ కుమార్ సెక్షన్ ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఆ సెక్షన్ కేటాయించకుండా, ఈయనకు నడవడానికి ఇబ్బందిగా ఉంది అని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ పరీక్షల విభాగం సెక్షన్ కేటాయించడం గమనార్హం. దీంతో ఆయన విధులు నిర్వర్తించడానికి ఒక స్టిక్ సహాయంతో వస్తున్నారు. ఆయనను చూసిన ప్రతి ఒక్కరు పాపం చంద్రకాంతరావు అని అంటున్నారు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మానవత్వంతో స్పందించి ఆ క్లర్క్ కు మరొక సెక్షన్ కేటాయించాలని, లేదా కార్యాలయంలో కిందన ఉన్న గదు ల్లో కూర్చొని విధులు నిర్వర్తించే అవకాశం కల్పించాలని అయినా కల్పించాలని పలువురు కోరుతున్నారు. అయితే దీనిపై జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# వడ్డె ఓబన్నకు ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని శ్రీకంఠపురం నందు నూతనంగా ఏర్పాటుచేసిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహానికి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్ అధ్యక్షతన పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర మనమందరం తెలుసుకోవాలి భరతమాత కోసం ఆయన చేసిన పోరాటాలు భవిష్యత్తు పిల్లలకు తెలిసే విధంగా పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. ఆయన చూపిన మార్గంలో మనమందరం కలిసి నడవాలని తెలియజేశారు. అనంతరం విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, గీతా సెల్ జిల్లా కన్వీనర్ శ్రీరాములు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు యర్రమంచి మారుతి, జిల్లా కార్యదర్శి సునీల్, బిజెపి మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, చిలుమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, ఉదయ్, నాగరాజు, చంద్రాయుడు, బీజేవైఎం జయకృష్ణ, వినయ్, శివప్ప, మంజు, లక్ష్మీనారాయణ, స్థానిక సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో సమర్థవంతంగా పనిచేయండి : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో సమర్థవంతంగా పని చేసి ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంచాలని ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు. ఈసీ ఆదేశాల మేరకు తిరుపతి,చిత్తూరు, కర్నూలు ,అనంతపురం, జిల్లాల నుండి పలువురు సిఐ, ఎస్ఐలు శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీపై వచ్చారు. సోమ వారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐలు హిందూపురం వన్ టౌన్, మడకశిర అప్ గ్రేడ్ ఈరన్న, మనోహర్ సునీత, ప్రవీణ్ కుమార్ లతో పాటు బుక్కపట్నం ,అగలి ఎస్ఐలు సురేష్ బాబు, వీరేష్, లు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలను అందజేశారు. విధులు సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ మాధవ్ రెడ్డి సూచించారు.

# వాలీబాల్ క్రీడాకారులకు ఘన సన్మానం



లేపాక్షి మేజర్ న్యూస్:- మండల పరిధిలోని పులమతి గ్రామ సచివాల యం నందు జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన పులమతి వాలీబాల్ బాలికల జట్టును స్థానిక సర్పంచ్ అశ్వర్థనారాయణ ఘనంగా సన్మానం చేశారు. వారికి పారితోషకలు ప్రకటించారు. వారితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజనేయులు ను సన్మానించడం జరిగింది. అదేవిధంగా విజేతల ట్రోఫీతో పులమతి నందు క్రీడాకారిణులను ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా జరుగుతున్నటువంటి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో గ్రామ వార్డు సచివాలయ స్థాయి పోటీలలో, మండల స్థాయి పోటీలలో, నియోజకవర్గస్థాయి పోటీలలో, జిల్లా స్థాయి పోటీలలో వరుసగా విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని అదేవిధంగా రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటాలని విద్యార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెకె ప్రభాకర్ ,మాజీ సర్పంచ్ నారాయణప్ప, ఉపసర్పంచ్ అల్లాబాకష్ , సచివాలయ కార్యదర్శి దుర్గయ్య , వీఆర్వో సుధాకర్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం...

అమడగూరు, మేజర్ న్యూస్ :పుట్టపర్తి డిఎస్పి, నల్ల మాడ సిఐ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై బలరామయ్య ఆధ్వ ర్యంలో పోలీసులు కర్ణాటక మద్యంను మండలానికి తీసు కొస్తున్న గొల్లపల్లి శివా రులో ఓ వ్యక్తిని అదు పులోకి తీసుకు న్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మండ లంలోని మహమ్మదా బాద్ గ్రామానికి చెంది న బాలాజీ కర్ణాట క మద్యం తీసుకొచ్చి ప్రజల వద్ద అధిక ధర లకు వికరిస్తున్నట్లు తెలిపారు. పక్కా సమాచారంతో ముద్దా యిని అరెస్టు చేసి వద్ద నుండి 28 90 ఎం.ఎల్ హైవార్డ్స్ విక్కు ప్యాకెట్లను స్వాధీనం చేసు కున్నట్లు ఎస్ఐ తెలి పారు. ముద్దాయి కేసు నమోదు చేసి కదిరి కోర్టుకు హాజరు పరిచి నట్లు తెలిపారు. దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఆది నారాయణ, కానిస్టే బుల్ చంద్రహాస్ పాల్గొన్నారు.

# అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన మనోహర్

మడకశిర మేజర్ న్యూస్ ని రాష్ట్రంకు సుదూరంగా ,జిల్లా కేంద్రం కు ఆమడ దూరంలో, కర్ణాటక రాష్ట్రం కు సరిహద్దును ఉంటున్న సర్కిల్ లో అసాంఘిక కార్యకలాపాలు అదుపు చేయడం కోసం నేర నియంత్రణలో భాగంగా మడకశిర పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని గత మూడు నెలల క్రితం ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్గా మారుస్తూ అధికారికంగా ఉత్తర్వులు ఇచ్చిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే సోమవారంమడకశిర అప్ గ్రేడ్ స్టేషన్ కు నూతనంగా సీఐగా మనోహర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ని సర్కిల్ కార్యాలయంకు చేరుకొని ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్టేషన్ లో ప్రస్తుతం వుంటున్న సిబ్బంది ప్రత్యేక పూజలు జరిపించగా నూతన సిఐ పాల్గొన్నారు ,ఈ సందర్భంగా భాధ్యతలు తీసుకొన్న అనంతరం సీఐ ,మనోహర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలే కుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకదృష్టిసారిస్తానని చెప్పారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు , అక్రమ మద్యం తరలింపు తదితర అంశాలపై దృష్టి సారించి అరికడతాన న్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐకు సర్కిల్ పరిలోదిని ఎస్ఐలు , సిబ్బంది అభినందనలు తెలిపారు.



## డివైఈవో పోస్టుల్లో గ్రూప్ సిలబస్‌ను మార్పు చేయాలి

**– జాయింట్ కలెక్టర్ కు ఏఐవైఎఫ్ నాయకుల వినతి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డివైఈవో పోస్టులకు గ్రూప్ సిలబస్ పెట్టడం వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతారని, మార్పు చేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఏఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ వృత్తి విద్య పోస్టులలో స్క్రీనింగ్ టెస్ట్ లో సంబంధిత సబ్జెక్టులు గురించి 100 మార్కులు ఉండాలని, మిగతా అంశాల పై 50 మార్కులు ఉండాలన్నారు. కానీ డివైఈఓ పోస్టులలో గ్రూప్ సిలబస్ పెట్టడం వల్లనిరుద్యోగులు నష్టపోతారన్నారు. అలా కాదని గ్రూప్ సిలబస్ పెడితే తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్, శ్రీకాంత్, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ హనుమాన్ నాయక్ బాధ్యతల స్వీకరణ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల నూతన తహసిల్దార్ గా తిరుపతి నుండి వచ్చిన హనుమాన్ నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లా నుండి బుక్కరాయ సముద్రానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన సిబ్బందితో స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికల కేంద్రాలకు సంబంధించి, పోలింగ్ కేంద్రాల పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్, రెవిన్ ఇన్స్పెక్టర్ సంధ్య, వీఆర్వోలు మమత, శ్రీనివాసరెడ్డి, శిరీష, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

**– 10:35 అయిన తలుపులు తెరచుకొని చందక చెర్ల సచివాలయం**

**– సిబ్బంది ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియని అయోమయంలో ప్రజలు**



మడకశిర మేజర్ న్యూస్ : సజావుగా గ్రామీణులకు ప్రభుత్వ సేవలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సచివాలయ వ్యవస్థ ను అందుబాటు లోకి తెస్తే గ్రామీణ సచివాలయ ఉద్యోగులు పలువురు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆశయానికి తుట్లు పొడుస్తున్నారు. ఈ సంఘటన మడకశిరమండల పరిధిలోని చందకచెర్ల గ్రామంలో చోటు చేసుకుంది. ముఖ్యంగా ఇక్కడ విదులు నిర్వర్తించే సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడంలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 10.45 గంటలు దాటిన చందకచెర్ల గ్రామ సచివాలయ ఉద్యోగులు రాకపోవడంతో తలుపులు తెరచుకోకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి దాపురించిందని పలువురు గ్రామీణులుఆరోపణలు గుప్పించారు. ఉన్నతాధి కారుల పర్యవేక్షణ కరువవ్వడంతో నిత్యం సచివాలయంలో నిర్ణిత వేళలకు తలుపులు తెరుచుకోక ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. సచివాలయ తెరిచి వున్న ఉద్యోగులు అందుబాటులో ఉండటం లేదని పెదవి విరుస్తున్నారు. ఇదేమని గ్రామీణ ప్రజలు అడిగితే సార్ ఫీల్డ్ మీద ఉన్నారని విదుల్లో వుంటున్న వాలంటీర్లు చెబుతారని అన్నారు. సచివాలయంలో ఉద్యోగులు లేకపోతే ఇక సచివాలయాలు ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**ఎంపీడీవో ఏమంటున్నారంటే:** చంద్ర చర్ల గ్రామంలో సమయా పాలన పాటించని సచివాలయం విషయాన్ని ఎంపీడీవో దాసరి మేరి దృష్టికి తీసుకెళ్లగా నేను ఈ రోజే బాధ్యతలు తీసుకున్నారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటారని ఆమె సమాధానం ఇచ్చారు.

## ప్రభుత్వ వైద్యాధికారిణి తీరుపై ప్రజా ప్రతినిధులు ఆందోళన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలోని చింత చెట్లు, వేప చెట్లు నరికి వేయడంపై మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ సిపి మండల కన్వీనర్ రామాంజనేయులు సోమవారం ధర్నా చేశారు. ప్రభుత్వ వైద్యాధికారిణి శ్రీలక్ష్మి మాకు వద్దు అంటూ ప్రజా ప్రతినిధులు స్థానికులు ఆమె చేంబరులో నేలపై బైఠాయించి ఆందోళన చేశారు. శ్రీలక్ష్మి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో దాదాపు రెండు గంటలపాటు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారిణి శ్రీలక్ష్మి స్పందించకపోవడంపై పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు స్పందించే వరకు కదిలేదే లేదని ప్రభుత్వ వైద్యశాలలో బైఠాయించి ఆమెతో వాగ్వాదం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వచ్చే రోగులకు పచ్చని చెట్ల వల్ల నీడ ఉండేదని వాటిని నరికి వేయడంతో బొమ్మనహాళ్ మండలంలోని ప్రజాప్రతినిధులు ఆమె వ్యవహార శైలిపై అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని దేవికి ఫిర్యాదు చేశారు. శ్రీలక్ష్మి వైద్యాధికారి తమకు వద్దని ఆమెను వెంటనే బొమ్మనహాల్ నుంచి బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు. చెట్లు నరికి వేయడం , విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం పై విచారణ జరిపి చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ప్రభుత్వ వైద్యశాలలో వైకాపా నాయకులు, గ్రామపంచాయతీ సర్పంచులు ఆందోళన చేయడంపై వైద్యాధికారిని శ్రీలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జోక్యంతో ఇరువర్గాలను సముదాయించి ఇళ్లకు పంపించారు.

## వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో మహిళలపై పెచ్చరిల్లుతున్న అరాచకాలు, దాడులను అరికట్టడంలో వైకాప ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆరోపించారు సోమవారం మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 22వరోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 35వడివిజన్ సంఘమిత్ర కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని మహిళలతో మాట్లాడుతూ...మహిళలకు రక్షణ కల్పించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాలుగేళ్ల నుంచి మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని రాష్ట్రంలో దిశా చట్టం ఎక్కడా పని చేయడంలేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి 8 గంటలకు ఒక మహిళపై అత్యాచారం రోజుకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. జగన్ రెడ్డి హయాంలో 70% ఆడవాళ్ళపై పెరిగిన మిస్సింగ్ కేసులు మైనర్ బాలికలపై రేప్ కేసుల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉందని ఆరోపించారు. ప్రజలు జనసేన టీడీపీ



ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చే బాధ్యత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్,టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయ పర్యాటకులకు రక్షణ కల్పించండి

**– పర్యాటక పోలీస్ స్టేషన్‌కు అధికారులను నియమించండి**

**– డీఎస్పీని కోరిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్**

లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి ఆలయ విచ్చేసే భక్తులకు పర్యాటకులకు రక్షణ కల్పించాలని, పర్యాటక పోలీస్ స్టేషన్ కు అధికారులను నియమించాలని సోమవారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్ణం రమానందన్ హిందూపురం డిఎస్పి కనెక్షన్ కు వినతి పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా రమా నందన్ మాట్లాడుతూ మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిచెందిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి దేవాలయం పర్యాటక క్షేత్రం అయినందున దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి ఆలయ సందర్శన కొరకు ఎక్కువ మంది భక్తాదులు తరలివస్తున్నారు. అయితే ఆలయ భద్రత, క్షేత్రానికి వచ్చు భక్తులు,పర్యాటకులకు భద్రత కల్పించడానికి పోలీసులు లేక చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది. లేపాక్షి నందు పర్యాటక పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఇప్పటివరకు పోలీస్ అధికారులను నియమించలేదు.ప్రతి శుక్రవారం,శనివారం, ఆదివారం భక్తులు రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది ఇలాంటి సమయంలో దేవాలయ ఆవరణంలో, పార్కింగ్ స్థలములో దేవాలయంలో లోపల



వైపు దొంగలు సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని డిఎస్పి కన్జక్షన్ విన్నవించారు.సానుకూలంగా స్పందించిన డిఎస్పి వారం రోజుల లోపు సిబ్బందిని నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. డీఎస్పీ ఆలయ చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఒక్కరోజు దీక్షను విజయవంతం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశంలో రాష్ట్రంలో మహిళలపై ఏదో ఒక చోట అత్యాచారాలు,హత్యలు, మానభంగాలు, వరకట్న ,వేదింపులు జరుగుతూనే ఉన్నాయని, ఈ అరాచకాలకు నిరసనగ ఒక్క రోజు దీక్ష చేపట్టినట్లు ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి తెలిపారు. గురువారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్ని చట్టాలు ఉన్నా మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు రక్షణగ నేనున్నానని చెప్పుకునే పాలకులు అధికారం వచ్చాక ఏమి జరిగినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళలను ఓటు బ్యాంకుగ మాత్రమే చూస్తున్నారని, నిర్భాయ, దిశా చట్టం అంటూ చట్టాలపై ప్రచారం చేసుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఆ చట్టాలు అమలుకావడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్లమెంట్ లో తీర్మానం చేసిన చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ ఇప్పటినుండి ప్రతి ఎన్నికలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగ ఈనెల 8న అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు ఒక్కరోజు నిరసన దీక్ష చేస్తున్నామని తెలిపారు. ఈ



సమావేశంలోవిహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఏర్రిస్వామి , ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త సామ్రాట్ మదు, ఎంఆర్పిఎస్ఎస్ శ్రీరాములు ,డిసిసి ఉపాధ్యక్షులు ఆంజనేయులు, విహెచ్పీఎస్ అధ్యక్షులు జానకిరామ్ బుడగ జంగాల సంఘం అంజి ,మహిళ నాయకురాలు పద్మావతి శాంతకుమారి ప్రజా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వెన్నపాకుల మాధవ్, మరుగుజ్జుల సంఘం అధ్యక్షులు మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ రేకులకుంట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలిస్తే రూ. 5 వేలు ప్రోత్సాహక బహుమతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రి తరలించిన వారికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 5,000 ప్రోత్సాహక బహుమతి, సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆర్టీవో సురేష్ నాయుడు తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాలు 2024 లో భాగంగా సోమవారం స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో గుడ్ సమారిటన్ చట్టం 2016 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వాహన డ్రైవర్లు, ప్రజలకు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి ఆర్టీవో వివరించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు దగ్గరలో ఉన్న ఆసుపత్రి కి చేర్చడం ద్వారా ఆ వ్యక్తి బ్రతికే అవకాశాలను పెంచవచ్చని తెలిపారు. గుడ్ సమారిటన్ చట్టం ప్రకారం ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చిన వ్యక్తికి



పోలీస్ ల నుండి వేధింపులు ఉండవని, కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌టిఓ సురేష్ నాయుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**– వారంలోపు ప్రతి పోలింగ్ స్టేషన్ ని ఎంపీడీవోలతో కలిసి తహసిల్దార్లు తనిఖీ చేయాలి – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ , అసైన్డ్ భూములు, ఎన్నికలు, కులగణన, గడపగడపకు మన ప్రభుత్వం, ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్, హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, స్పందన, తదితర అంశాలపై ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మండల, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్తగా తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు వచ్చారని, ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మంగళవారం ఆయా మండలాల పరిధిలోని బిఎల్ఓ లతో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి తహసిల్దార్లు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆయా మండలాల పరిధిలోని క్లెయిమ్స్, అభ్యంతరాల పరిస్థితి ఏంటి, ఫామ్-6,7,8 క్లెయిమ్స్ ఎన్ని వచ్చాయి, గతేడాది డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు పోలింగ్ స్టేషన్ వారిగా క్లెయిమ్స్ డేటా ఎలా ఉంది, తదితర అంశాలపై నిత్యం దృష్టి పెట్టాలని ప్రతిరోజు పరిశీలించాలన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుతో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని, సమావేశంలో అధికారుల దృష్టికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. వారంరోజుల్లోపు ప్రతి పోలింగ్ స్టేషన్ ని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి తహసిల్దార్లు 100 శాతం తనిఖీ చేయాలన్నారు. అన్నిచోట్ల వసతులు ఉన్నాయా లేదా అనేది పరిశీలించాలని, అవసరమైన చోట వసతులు కల్పించాలని, పోలింగ్ స్టేషన్లలో చేపట్టిన పనులు పూర్తయ్యే వరకు నిత్యం ఫాలో అప్ చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో సంబంధిత ఆర్డీఓ, తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఈవీఎంలపై అవగాహన కల్పించే కేంద్రాలను, మొబైల్ వ్యాన్లను ఏర్పాటు చేశామని, అవి పని చేస్తున్నాయా లేదా అనేది చూడాలన్నారు. క్లెయిమ్స్, డిస్పోజల్ వివరాలను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లాలని, వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించి పక్కాగా చర్యలు చేపట్టి ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించేలా చూడాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, రీ సర్వే, ఇంటి పట్టాలు, రిజిస్ట్రేషన్స్, స్పందన కార్యక్రమాలు, రీ సర్వే, మ్యుటేషన్స్ అత్యంత ముఖ్యమైనవని, ఆయా కార్యక్రమాలపై కొత్తగా చేరిన అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో కులగణనపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 7వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంపై సంబంధిత తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు ప్రాముఖ్యత ఇవ్వాలని, 100 శాతం హౌస్ హోల్డ్స్ కవర్ అయ్యాయా లేదా అనేది చెక్ చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ విషయమై సమీక్ష నిర్వహించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్లు, తదితర భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, పూర్తయిన భవనాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయిల ఏర్పాటు పై నిత్యం సమీక్ష నిర్వహించుకుని పనులు వేగంగా చేపట్టాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 48 కోట్లు మంజూరయ్యాయని, పెండింగ్ బిల్స్ లను వెంటనే 3 రోజుల్లోపు అప్లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమం జిల్లాలో జరుగుతోందని, క్యాంపులను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా, క్యాంపులకు స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తున్నారా లేదా? ఏఎన్ఎంలు, మెడికల్ అధికారులు వస్తున్నారా, మందులు ఏర్పాటు చేస్తున్నారా, తదితర అంశాలపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులను త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు. స్పందన అర్జీలకు ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ లో జరిగిన పనులకు సంబంధించిన బిల్స్ వెంటనే పంపించాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో, డిప్యూటీ సీఈవోలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబంధిత డిఈ, ఏఈ, ఎంపిడిఓ, అధికారులతో మాట్లాడి పనులపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. ఈ విషయమై ప్రతిరోజు పురోగతి చూపించాలన్నారు. రీ సర్వే పనులను వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, వెప్మా పీడీ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డీపీఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిప్యూటీ కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, రవీంద్ర, ఆనంద్, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రమణ్యం, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, డిటిసి వీర్రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, డిఎల్డివో ఓబులమ్మ, డిఎస్ఓ శోభారాణి, మార్కెటింగ్ ఎడి చౌదరి, డిసిఓ ప్రభాకర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి సుబ్రమణ్యం, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐసా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని నాలుగవ రోడ్డులో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ పాఠశాలలో ఐ సా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం మోడల్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నరసింహ,జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగస్వామి, నేతాజీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రకాష్ ,అసిస్టెంట్ ఏ ఎం ఓ చంద్రమోహన్ రెడ్డి,మాజీ విద్యార్థి నాయకులు లక్ష్మీనారాయణ , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ పాల్గొని 10వ తరగతి మోడల్ టెస్ట్ ప్రశ్న పత్రం విడుదల చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ 10వ తరగతి మోడల్ టెస్టును విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రతిభ భారతి, సుమాంజలి,నగర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నాయకుల గణేష్,ధర్మేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మహిళలకు అవగాహన

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై రాష్ట్ర మహిళా కార్యదర్శి మరియు మెప్మా అధ్యక్షురాలు సాయి లీలా రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులంలో ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు నాలుగవ విడత ఆసరా పథకం ద్వారా నిధులు విడుదల చేసిన సందర్భంగా మహిళలలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో మరొకసారి ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, సిఓ ఆదినారాయణ, పలు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన మహిళలు పాల్గొన్నారు.



## పుట్టపర్తి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల దృష్ట్యా జిల్లాలో తాసిల్దార్ లు బదిలీ జరిగాయి. సోమవారం ఈ సందర్భంగా పుట్టపర్తి తాసిల్దారుగా బదిలీపై వచ్చిన వేణుగోపాల్ సాయంత్రం నాలుగు గంటలకు పదవి బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం లో పనిచేస్తున్న వేణుగోపాల్ బదిలీపై పుట్టపర్తికి వచ్చారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బూదిగుమ్మ పెన్నానదిపై బ్రిడ్జి నిర్మించాలి - బిజెపి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలోని బూదిగుమ్మ పెన్నా నదిపై బ్రిడ్జి రెండు దశాబ్దాలుగా ప్రజలకు అందుబాటులో లేదు. ఈ బ్రిడ్జ్ లేకపోవడంతో దాదాపు 20 నుండి 25 గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎన్ని సార్లు అధికారులకు విన్నవించి పట్టించుకోలేదు ఈ బ్రిడ్జి నిర్మాణం కొరకు ఈ మధ్య కాలంలో అనుమతులు వచ్చాయని మరియు రూ.53కోట్లు వ్యయంతో నిర్మాణం చేపడతామని ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఎటువంటి నిర్మాణం చేపట్టలేదు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అని తహసీల్దార్ హరినాథ్ రావు కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వన్నూరుస్వామి, కిసాన్ మోర్చ జిల్లా కో కన్వీనర్ కె.మనోహర్ పాల్గొన్నారు.



## గాయత్రి జూనియర్ కళాశాలపై చర్యలు చేపట్టాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నా నగరంలోని గాయత్రి జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఐసా ఆధ్వర్యంలో సోమవారం ఆ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ ఎన్నారై కళాశాలలో సోమవారం సుమారుగా 50 మంది పైగా అనారోగ్యానికి గురయ్యారని, కానీ కళాశాల యాజమాన్యం మాత్రం పట్టి పట్టినట్టు ఉండి విద్యార్థులను నిర్లక్ష్యం చేశారన్నారు. విద్యార్థులే స్వయంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రావడం స్వయంగా వారే చికిత్స చేయించుకోవడం చాలా బాధాకరమన్నారు. వీటన్నిటిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన ,ఆర్ వై ఏ జిల్లా కన్వీనర్ మల్లికార్జున, నాయకులు కృష్ణ ,రామన్న ,ఇస్మాయిల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## టూ టౌన్ సిఐ క్రాంతికుమార్‌ను కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం టూటౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్ ను ఏపీ ఎమ్మార్పీఎస్. రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు. రమణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ ఇదివరకే జిల్లాలో ఎస్ఐగా క్రాంతి కుమార్ పని చేసి, సీఐగా పదోన్నతి పొంది నగరానికి రావడం హర్షనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.



# ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించండి

**– జిల్లా ఆశా వర్కర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సౌభాగ్య**

మడకశిర మేజర్ న్యూస్ : నిరుపేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తు వస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఆశా వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య డిమాండు చేశారు. సోమవారం మడకశిర పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటు కోరుతు బైటాయించి నినదించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని కోరారు. అధేవిధంగా కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలని పేర్కోన్నారు. ప్రభుత్వ సెలవులు వేతనంతో కూడిన మేటర్నటి లీవ్ అమలు చేయాలిని, సంబంధం లేని పనులు చేయించకూడదని డీమాండు చేసారు. వీటితో పాటు నాణ్యమైన సెల్ ఫోన్లు ఇచ్చి శిక్షణలు ఇవ్వాలని, కోవిడ్ లో సేవలందించి మరణించిన ఆశా కార్యకర్తలకు 10 లక్షలు ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో వెయ్యి నుండి 1200 జనాభా ఉన్నవారికి ఒక ఆశా వర్కర్ ను తీసుకోవాలన్నారు. పట్టణంలో అయితే 2000 నుండి 2500 జనాభా కు తీసుకోవాలని కోరారు. ఏఎన్ఎం ,జిఎన్ఎమ్ ట్రైనింగ్ పొందిన ఆశా వర్కర్లుకు ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీల, స్టాఫ్ నర్సులుగా నియమించాలని తెలిపారు. పదవి విరమణ పొందిన ఆశా కార్యకర్తలకు 5లక్షలు బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.దీక్ష అనంతరం ఆశ వర్కర్లు సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ బాలాజీ నాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ లీడర్లు మహాలక్ష్మమ్మ కళావతి తదితరులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధికి హస్త కళారంగం ఊతం




కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లో ఎస్ఎంజే ఎల్ కళాశాలలో సోమవారం శుభయశ్రీ శారీ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో హస్తకళల అభివృద్ధి కమీషనర్ సౌజన్యంతో రెండవ విడత హస్తకళల ప్రత్యక్ష ప్రదర్శన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ పి.యశోద మాట్లాడు తూ మహిళల స్వయం ఉపాధికి హస్తకళా రంగం ఎంతగానో ఉపయోగపడుతుందని, విధ్యార్థులు కూడా తమ నైపుణ్యానికి తగిన హస్తకళలను ఎంపికచేసుకోవాలని కోరారు. కళాశాల వైస్– ప్రిన్సిపాల్ జయరాం ప్రసంగిస్తూ, హస్తకళకాల ప్రత్యక్ష ప్రదర్శన వల్ల విధ్యార్థులు అవగాహన, చైతన్యం పొందారని, ఇలాంటి స్ఫూర్తి దాయకమైన కార్యక్రమం నిర్వహిం చిన వారికి అభినం దనలు తెలిపారు.ఈ కార్యక్రమము లో రీసోర్స్ పర్సన్లు వి.యస్.రెడ్డి, రాజేష్ భారతీయ హస్తకళల ప్రాముఖ్యం గురించి వివరించారు. అధ్యా పకులు రజిత, నజి యా, గంగరాజు తదితరులతో పాటూ కళాకారులు యస్. ఆలి, నిర్మల పెద్దఎ త్తున విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పాఠశాలల తనిఖీ



రొళ్ల, మేజర్ న్యూస్ :రొళ్ల మండలం లోని ఎంపీపీ హులికుంట, వన్నారనా పల్లి పాఠశాలలను ఎం ఈ ఓ శ్రీధర్ తనిఖీ చేశారు. తనిఖీ లో ఉపాధ్యాయుల హాజరు, పిల్లల హాజరు, మధ్యన భోజనం,వర్క్ బుక్స్, టీచర్ డైరీ,లెసన్ ప్లాన్స్ లను పరిశీలించారు.ఆలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ఏజెన్సీ కి సూచించారు.విద్యార్థులతో కలిసి సహా పంక్తి భోజనం చేసి రుచి చూసారు. విద్యార్థులకు సరళమైన సులభమైన విధానంల్లో అర్థం అయ్యేలా బోదించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత..

**– నూతన తహసిల్దార్ సరస్వతి**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వివిధ సమస్యల పరి ష్కారం నిమిత్తం కార్యా లయానికి వచ్చే ఫిర్యాదుదారుల సమ స్యల పరిష్కారానికి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధా న్యత ఇస్తామని నూతన తహసిల్దార్ సరస్వతీ తెలిపారు. గ్రామాలలో నెలకొన్న భూ వివాదాల సమ స్యల పరిష్కారానికి, క్షేత్రస్థాయిలో పరిశీ లించి హక్కుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామన్నారు. సమ స్యల పరిష్కారం కోసం వచ్చే లబ్ధిదారుల పట్ల సిబ్బంది గౌరవప్రదంగా మెలిగేలా ఆదేశాలు ఇస్తామన్నారు.

## ప్రభుత్వ పథకాలు వర్తింపునకు కృషి.

**– నూతన ఎంపీడీవో జి. నాగశేషాచలారెడ్డి**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉన్నతాధికారుల మార్గ నిర్దేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ప్రజల సహాయ సహకారాల తో ప్రభుత్వం మంజూరు చేసే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు నిర్దేశిత సమయంలో గా పూర్తి చేయడానికి కృషి చేస్తానని సోమవారం నూతన ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి. నాగశేషాచలారెడ్డి తెలిపారు. మండ లంలోని అన్ని పంచా యతీల పరిధిలో గల గ్రామాల సమగ్ర అభి వృద్ధి కోసం, మౌలిక వసతుల కల్పన కు నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసే అభివృద్ధి పనులను సమన్వయపరచుకొని సకాలంలో పూర్తి చేస్తామని, నిరుపేదలు అభాగ్యుల కోసం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధి దారునికి అందించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. అలాగే వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేస్తామన్నారు, ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమ స్యలను కార్యాల యంలో తెలియజేసిన వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథ కాలను ప్రభుత్వం నిర్దేశిత లబ్ధిదారులకు సకాలంలో అందిస్తా మన్నారు. పదవి బాధ్యతలు స్వీకరిం చిన ఎంపీడీవోను వివిధశాఖల అధికా రులు, మండల అభి వృద్ధి కార్యాలయ సిబ్బంది, మండల జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి, సచివా లయాల కార్యదర్శి భాస్కర్, కుళ్లాయప్ప, పరందామరెడ్డి, ముది గుబ్బ సర్పంచు లక్ష్మీదేవి చంద్రయుడు, తదితరులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## నక్కలపల్లిలో శ్రీరామ్‌కు అఖండ స్వాగతం..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి లో సోమవారం నిర్వహిం చిన గంగమ్మ జాతరకు విచ్చేసిన ధర్మవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు మేళతాళా లతో అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగమ్మ దేవాలయం లో పరిటాల శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం స్థానిక తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలతో ముచ్చ టించారు. ముదిగుబ్బ లోని పార్టీ కార్యాల యంలో రానున్న ఎన్నికలలో చేపట్టా ల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. పరిటాల శ్రీరామ్ వెంట పలువురు టీడీపీ నాయకులు పాల్గొ న్నారు.



### అధిష్టానం ఆదేశిస్తే తెలుగుదేశం పార్టీ

## మడకశిర అభ్యర్థిగా పోటీ చేస్తా..

**– ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు**



అగలి మేజర్ న్యూస్: మడకశిర అసెంబ్లీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున అధిష్టానం అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని అగలి మండలం రాగే లింగనపల్లి పంచాయతీ హ నుమనపల్లి గ్రామానికి చెందిన అంజినప్ప కుమారుడు భూతరాజు తెలిపారు. తెలుగుదేశం ఎమ్మెల్యే టికెట్ ను ఈసారి అగలి మండలానికి అవకాశం కల్పించాలని హ నుమనపల్లి భూతరాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉంటూ అగళి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తను ఇంటర్మీడియట్ స్థాయి నుంచి విద్యార్థి నాయకుడిగాను విద్యార్థి సంఘాలలో పనిచేయడంతో యువతతో మంచి అనుబంధం ఉందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. మడకశిర నియోజకవర్గంలో అందరికీ సుపరిచితుడు కావడంతో తనకు మంచి అవకాశాలు ఉన్నట్లు భూతరాజు తెలిపారు. దశాబ్ద కాలంగా ప్రజల మధ్యలో ఉండి అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈసారి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అధిష్టానం గుర్తించి ఒక్క అవకాశం కల్పించాలనిఅగళి మండలం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి భూతరాజు కోరుతున్నారు.

## యంగ్ ఇండియా రెఫరెండంలో యువత పాల్గొనాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెఫరెండం ను నిర్వహించుకోవడం జరుగుతుందని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన పిలుపునిచ్చారు. సోమవారం ఎస్కేయూలో ఐసా నాయకులు పోస్టర్లను విడుదల చేశారు. వేమన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విద్య ? ఉద్యోగాల విధానాలపై దాదాపు దేశవ్యాప్తంగా 50 పైగా యూనివర్సిటీలు మరియు వందలాది కళాశాలలో పెద్ద ఎత్తునమరో మూడు నెలల్లో మనం ఎంతో కీలకమైన సాధరణ ఎన్నికలను చూడబోతు న్నామన్నారు. ఈ నియంత ప్రభుత్వాన్ని , ప్రభుత్వ సంస్థలను నిర్వీరం చేస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఐసా వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, నాయకులు కృష్ణ, రాజు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్స్ పరీక్షలకు డబ్బు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**– ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ధర్నా**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు విద్యార్థుల నుంచి వేల రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్న నగరంలోని ప్రైవేట్ ,కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షల్లో చేయిస్తామని, మంచి మార్కులు వేస్తామని ప్రైవేట్ , కార్పొరేట్ జూనియర్ కళాశాలలో అవకాశంగా తీసుకుని కళాశాలలో యాజమాన్యం ఇతర కళాశాలల నుంచి ఒక్కొక్క విద్యార్థి నుంచి 2000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఈ సమస్యపై అనేకసార్లు జిల్లాలో విద్యాశాఖ అధికారులకు చెప్పినప్పటికీ స్పందించడం లేదన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు రాయుడు, నాయకులు వంశీ, ఉమామహేష్ ,మంజు ,ఆనంద్ ,హరిక్రిష్ణ, విశ్వ,ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివ, అధ్యక్షుడు భీమేష్,సోము తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని కలిసిన ఎంపిడిఓ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బదిలీ లో నూతన ఎంపిడిఓ రాణిమ్మ సోమవారం ఎంపీపీ రమణా రెడ్డిని మర్యాద పూర్వకంగా తన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. ఎంపీపీ రమణారెడ్డి నూతన ఎంపిడిఓ రానెమ్మ కు శుభాకాంక్షలు తెలి పారు. అందరికీ అందు బాటులో ఉంటూ మండల అభివృద్ధికి ప్రజాసమస్యల పరి ష్కారంకి కృషిచేస్తా మని తెలిపారు. ఈవో రామక్రిష్ణ, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, సిబ్బంది శ్రీనివాసు లు, శ్రీనివాసులు, ఉపాధి హామీ సిబ్బంది, బాలు నాయక్, అనసూ యమ్మ, గంగాధర్, హిమాకర్, సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి పాల్గొన్నారు.





## టిడిపితోనే అభివృద్ధి - డాక్టర్ సెల్ అధ్యక్షురాలు

గుత్తి, మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం టిడిపి అధినేత చంద్రబాబు తోనే సాధ్యమని టిడిపి అనంతపరం పార్లమెంట్ డాక్టర్ సెల్ ఆధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు అన్నారు. సోమవారం మండలం లోని అబ్బేదొడ్డి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో టిడిపి నాయకులతో కలసి ఇంటింటికి వేళ్లి ప్రజల సమస్యలు తేలుసుకుని టీడీపీ విడుదల చేసిన మ్యానిఫెస్టో లో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయడు మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. టిడిపి ఆధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల ఆభ్యన్నతకు తోడ్పాటు వుంటుందని అమే పేర్కొన్నారు. రాభోయే ఏన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకొవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెహన్ దాస్.ఓబులేసు, మల్లికార్జున, రామయ్య, నారాయణ, జానకి, అరుణ మాధవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం..

- సిద్ధం సభకు భారీగా తరలిరావాలి
- ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి
- పాల్గొన్న సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : జగనన్నని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మనమందరం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి వైఎస్ఆర్సీపీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గార్లదిన్నె మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 10వ తేదీ జరగబోయే సార్వత్రిక ఎన్నికల "సిద్ధం" కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్నారని ఈ సభకు నియోజకవర్గ నుంచి భారీ ఎత్తున జనాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నియమితులైన శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులుకు అందరి దీవెనలు ఉండాలని, మళ్లీ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేయాలని కోరారు. సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, పేదరిక నిర్మూలన జరగాలంటే మరోసారి జగనన్న అధికారం పీఠమెక్కాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అబద్ధపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ఆర్సీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. అనంతరం "సిద్ధం" పోస్టర్లను వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.